అమలాపురం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 34 (శుక్రవారం)
కనిష్ఠం : 28

జాతీయ జెండా రెపరెపలు..

జిల్లాలో భారీగా తిరంగ ర్యాలీలు





పి.గన్నవరం ప్రధాన సెంటర్‌లో తిరంగా యాత్రలో 600 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ... (పక్కన) అమలాపురం పట్టణంలో తిరంగ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ హరీష్, ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం టౌన్, మే 16(ఆంధ్రజ్యోతి): దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పానికి, ఆపరేషన్ సిందూర్‌తో అఖండ విజయం సాధించిన సాయుధ దళాలకు కృతజ్ఞతా పూర్వకంగా తిరంగ యాత్ర జిల్లా కేంద్రమైన అమలాపురంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని గడియారస్తంభం సెంటర్ నుంచి నల్లవంతెన వరకు ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేనతోపాటు పట్టణంలోని వివిధ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సైనిక దళాలకు మద్దతుగా ప్లకార్డులు పట్టుకుని ఈ భారీ ర్యాలీలో ముందుకు సాగారు. యాత్రలో ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడపా సత్యనారాయణ, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్‌కుమార్, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జనసేనకు చెందిన నల్లా శ్రీధర్, బీజేపీ నాయకులు పాలూరి సత్యానందం, మోకా వెంకటసుబ్బారావులతోపాటు నేతలు చిక్కాల గణేష్, పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయవెంకటలక్ష్మి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ, యేడిద శ్రీను, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం, యానాం, కె గంగవరం తదితర ప్రాంతాల్లోనూ పెద్దఎత్తున తిరంగ ర్యాలీ జరిగింది. కె గంగవరం మండలం యర్రపోతవరంలో నిర్వహించిన ర్యాలీలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు.



కె గంగవరం మండలం యర్రపోతవరంలో శుక్రవారం నిర్వహించిన తిరంగ ర్యాలీలో మంత్రి సుభాష్, ఇతర నాయకులు

విజిట్

జాగునికీకరణ!



కాల్వల ఆధునికీకరణ ఊసేది

- పూడుకుపోయిన కాల్వలు
- ఎక్కడికక్కడ శిథిలమైన లాకులు
- గత ఐదేళ్లూ పట్టించుకోని వైసీపీ
- కూటమిలోనూ అరకొరే నిధులు
- నేటికీ ఆరంభం కాని పనులు
- కాల్వలు కట్టేసి 20 రోజులు
- మరో పది రోజుల్లో నీరు విడుదల
- ఎక్కడి సమస్యలు అక్కడే

కాలువలు కట్టేశారు.. అప్పుడే 20 రోజులైపోయింది.. అయినా కాల్వల ఆధునికీకరణ ఊసేలేదు.. దీంతో ప్రస్తుతం కాలువలు అధ్వానంగా ఉన్నాయి. గతంలో ఏ ప్రభుత్వమైనా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ ఎం) పేరుతో ప్రతి ఏటా కాలువల క్లోజర్ సమయంలో ఆధునికీకరణ పనులు చేపట్టాలి. వైసీపీ హయాంలో అసలు పట్టించుకోలేదు. 2017 టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రధాన పంట కాల్వలను అభివృద్ధి చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఈసారి మొత్తం పనులపై దృష్టి పెట్టాలని భావించింది. ఈ మేరకు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో 33 నియోజకవర్గాల్లో రూ.68.64 కోట్లతో 1,747 పనులు చేయాలని ప్రతిపాదన పంపారు. రాష్ట్ర కేబినెట్‌లో రూ.35.8 కోట్లతో 877 పనులు మంజూరు చేశారు. కోనసీమ జిల్లా పరిధిలో 452 పనులకు 18.15 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. రూ.5 లక్షలు, రూ.10 లక్షలుగా వర్కులు విభజించి కాంట్రాక్టర్లు ఈ పనులు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అయితే వీటిలో కాలువల పూడికతీత, తూడు తొలగింపు, షట్టర్ల మరమ్మతులు వంటి చిన్న పనులు మాత్రమే ఉన్నాయి. - రాజమహేంద్రవరం/అమలాపురం/పి.గన్నవరం-ఆంధ్రజ్యోతి



అరకొర పనులతో సరి..

కొత్తపేట : ఈ సారి అరకొర పనులతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొత్తపేట నియోజకవర్గ పరిధిలో నాలుగు ఇరిగేషన్ సెక్షన్లు ఉండగా కొత్తపేట- ముక్తేశ్వరం కాలువ పరిధిలో వాడపాలెం వద్ద రూ.10 లక్షలతో రిటైనింగ్ వాల్, పలివెల- అమలాపురం కాలువ అవిడి వద్ద రూ.9 లక్షలతో ఒక రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. డ్రెయిన్ల పూడికతీత చేపట్టనున్నారు.



క్రైమ్ సమీక్షలో పాల్గొన్న ఎస్పీ కృష్ణారావు, పక్కన అడ్మిన్ ఎస్పీ ప్రసాద్

జిల్లాలో క్రైమ్‌రేటు తగ్గించేందుకు పోలీసులు కృషిచేయాలి : ఎస్పీ

అమలాపురం, మే 16(ఆంధ్రజ్యోతి): అమలాపురంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేర సమీక్ష శుక్రవారం జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు చెందిన ఎస్‌హెచ్‌వోలు, సీఐలు, ఎస్‌ఐలు హాజరయ్యారు. జిల్లాలో జరుగుతున్న నేరాలపై స్టేషన్ల వారీగా కేసుల వారీగా ఎస్పీ విచారించారు. త్వరితగతిన కేసును విచారణ చేయాలని, క్రైమ్ రేటు తగ్గించడానికి, నేర పరిశోధనలకు పలు సూచనలిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన సీసీ టీవీ కెమెరాల నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలని, వాటి పనితీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. కేసులకు సంబంధించిన వివరాల్ని సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఎస్పీతోపాటు అదనపు ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, కొత్తపేట, రామచంద్రపురం డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు సమీక్షలో పాల్గొన్నారు.



లాకులు.. కూలిపోతున్నాయి..

మండపేట, మే16(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం ఇరిగేషన్ సబ్ డివిజన్ పరిధిలో బ్రిటీష్ కాలంలో నిర్మించిన లాకులు శిథిలావస్థకు చేరాయి. మరోపక్క అసంపూర్తిగా మిగిలిన ఇరిగేషన్ భవనాలు, పంట కాల్వలపై వంతెనలు నేటికీ 13 ఏళ్ల నుంచి ఉత్సవ విగ్రహాల్లా దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా పంట కాల్వలు ఆధునికీకరణ, తూడు తొలగింపు పనులు చేసేందుకు రూ.2 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. దాంతో డివిజన్ పరిధిలో తాపేశ్వరం, రామచంద్రపురం, ద్రాక్షారామ, జగన్నాథగిరి ఇరిగేషన్ సెక్షన్ల పరిధి పంట కాల్వల్లో తూడు తొలగింపు, పూడికతీత పనులు చేపట్టాల్సి ఉంది. ఆయా సెక్షన్ల పరిధిలో 16 సాగునీటిసంఘాలు ఉన్నాయి. వాటి ద్వారా ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టనున్నారు.



పంట కాల్వలు అధ్వానం

అంబాజీపేట : పంటకాల్వలు అధ్వానంగా మారాయి. ముక్కామల నుంచి పుల్లేటికుర్రు, వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, అవిడి, ఇసుకపూడి, ముక్కామల, గంగలకుర్రులో పంటకాలువలు ఉన్నాయి. ముక్కామల వెస్ట్ కాలువ నుంచి గత కొన్నేళ్లగా పంట పొలాలకు సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మాచవరంలో ఉన్న పంటకాలువ గుర్రపుడెక్కతో మూసుకుపోయింది.





మండపేట మండలం వెలగతోడులో కంపోస్టు యార్డు వద్ద చెత్తకు నిప్పుపెట్టిన దృశ్యం.. తాపేశ్వరంలో చెత్తకు నిప్పుపెట్టిన దృశ్యం

'చెత్త'కు చోటేది..

- పంచాయతీలకు శాపంగా మారిన కంపోస్టుయార్డులు
- బహిరంగ స్థలాల్లో చెత్తకు నిప్పుపెట్టి పొగపెడుతున్నారు
- స్థలం లేక తల పట్టుకుంటున్న పాలకులు, కార్యదర్శులు

మండపేట, మే 16(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పల్లెలు, పట్టణాల్లో ఎక్కడా చెత్త కనపడకూడదని, చెత్తను సంపదగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆమేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ పల్లెల్లో చెత్తను వేసేందుకు కంపోస్టు యార్డులకు తగిన స్థలం లేకపోవడంతో ఆయా పంచాయతీల పాలిట శాపంగా మారింది. దీంతో పంచాయతీల్లో వచ్చే చెత్తను ఎక్కడ వేయాలో తెలియని పాలకులు, పంచాయతీ కార్యదర్శులు తల పట్టుకుంటున్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసి దాన్ని చెత్త సంపద కేంద్రాలకు తరలించి ఎరువుగా మార్చి సంపద సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కానీ అదేమీ కింది స్థాయిలో జరగడం లేదు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు రాజకీయ నాయకులు సహకరించకపోవడం, స్థలం సమస్య ఇలా అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లాలో పరిశీలిస్తే ఏ గ్రామాల్లో చూసినా రోడ్డు పక్కనే చెత్త దర్శనమిస్తోంది. చెత్తను వేసేందుకు స్థలం లేదు. దీనికోసం స్థల సేకరణ చేస్తామని అధికారులు చెబుతున్నారు. పారిశుధ్య సిబ్బంది, వాహనాల కొరత కారణంగా పంచాయతీలకు కూడా భారంగా మారింది.

సమస్యలను అధిగమించాలి

ఆదాయంలేక ఏంచేయాలో తెలియని పరిస్థితులు పంచాయతీల్లో కనిపిస్తున్నాయి. చెత్త కనిపిస్తే సహించేదిలేదని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో కార్యదర్శులు బెంబేలెత్తుతున్నారు. కానీ చాలా పంచాయతీల్లో చెత్తవేసే చోటులేక పంట కాల్వలు, మురుగుకాల్వలు, ఏటిగట్లు, బహిరంగ స్థలాల్లో చెత్తను వేసి నిప్పుపెట్టి పొగపెడుతున్నారు. సంపద కేంద్రాల వద్ద స్థలం లేక ఇలా చేస్తున్నారు. పొగపెట్టడం వల్ల వాతావరణం కాలుష్యంగా మారి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మండే వేసవిలో చెత్తకు నిప్పుపెడితే ప్రమాదకరం. కానీ చాలా పంచాయతీల్లో ఇదే జరుగుతోంది. ముందు చెత్త వేసేందుకు స్థలం సేకరణ జరగాలి. మూలన పడ్డ సంపద కేంద్రాలు వినియోగంలోకి తీసుకురావాలి. సంపద కేంద్రాల్లో తయారైన ఎరువును మార్కెట్‌లో వినియోగించాలి. లేదంటే చెత్త సమస్య పల్లెలకు జటిలమయ్యే ప్రమాదం ఉంది. మండపేట మండలంలోని పలు పంచాయతీల్లో చోటులేక చెత్తను డ్రైన్‌లు, కాల్వలు, రోడ్ల పక్కనవేసి నిప్పుపెడుతున్నారు. జిల్లాలో 387 పంచాయతీలుండగా 45 పంచాయతీల్లో స్థలం సమస్య ఉందని డీపీవో శాంతలక్ష్మి తెలియజేశారు.



చెత్త..చెత్తగా కాల్వలు

మామిడికుదురు : ప్రధాన పంటకాల్వలన్నీ మురికి కాల్వలను తలపిస్తున్నాయి. పెదపట్నం నుంచి మగటపల్లి వరకు, నగరం నుంచి ఈదరాడ వరకు గల ప్రధాన పంటకాల్వలన్నీ చెత్తతో దర్శనమిస్తున్నాయి. కాల్వల ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడంతో అధ్వానంగా ఉన్నాయి.



నేటికీ మునకే..

అంతర్వేది: మండలంలో మూడు తూముల కాల్వ వద్ద డీవైడర్ కాల్వ గోడ అధ్వానంగా మారి శిథిలావస్థకు చేరుకుని రామేశ్వరం గ్రామానికి నీరు సక్రమంగా అందడం లేదు. శృంగవరప్పాడు, కేశవదాసు పాలెం, అంతర్వేది తరచూ ముంపునకు గురవుతుంది. మెండుపాలెం, చింతలమోరి, శృంగవరప్పాడు, కేశదాసుపాలెం గ్రామాల్లో రెండు కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా అధికారులు చోద్యం చూస్తున్నారు.



చివరికి కష్టంగా నీళ్లు..

ముమ్మిడివరం, మే 16 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం మండలంలో మాగాం-అయినాపురం పంటకాల్వ, మాగాం-నక్కతిప్ప పంటకాల్వల శివారు భూములకు సాగునీరందడంలేదు. మాగాం-అయినాపురం పంటకాల్వ పరిధిలో క్రాపచింతలపూడి, ముమ్మిడివరం, సోమిదేవరపాలెం, అయినాపురం గ్రామాల పరిధిలో ప్రతి సీజన్‌లో సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. కాల్వల్లో పూడిక తొలగించకపోవడంతో సాగునీరందక శివారు భూములు ఎండిపోతున్నాయి.



శిథిలమైన ట్రఫ్

మలికిపురం, మే 16(ఆంధ్రజ్యోతి): మలికిపురం నీటి సంఘం పరిధిలోని గుడిమెల్లంక వంతెన వద్ద మోరికాల్వపై ట్రఫ్ శిథిలమై సాగునీరంతా వేపచెట్టు డ్రెయిన్‌లోకి పోతుంది. ఈ ఏడాది వేసవి కాల్వలు క్లోజర్ పీరియడ్‌లో నిధులు మంజూరు చేస్తారని, ట్రఫ్ నిర్మాణం జరుగుతుందని రైతుల కష్టాలు గట్టెక్కుతాయని ఆశించారు. అయితే ఈ ఏడాది కూడా ట్రఫ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదు. రూ.50 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.



ఆధునికీకరణ పనులేవీ..

అయినవిల్లి, మే 16(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి-విలస పరిధిలో 60 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా ఆధునికీకరణ పనులు నేటికీ ఆరంభం కాలేదు. అయినవిల్లి-విలస కాల్వలో పూడికతీతకు 7 కి.మీ రూ.3 లక్షలు, జీసీ బ్యాంక్ కెనాల్ 23 కి.మీ నుంచి 30 కిమీ రూ.5 లక్షలు, 30 కి.మీ నుంచి 39 కి.మీ అయినవిల్లి-కొత్తపేట పరిధిలో రూ.5లక్షల వ్యయంతో పనులను నీటిపారుదల శాఖ నిర్వహించాల్సి ఉండగా నేటికీ పనులు ప్రారంభించలేదు.



లొల్లలో శిథిలావస్థకు చేరిన లాకులు

లొల్ల లాకులు..శిథిలం

ఆత్రేయపురం : సెంట్రల్ డెల్టా ఆయువు పట్టు లొల్ల లాకులు శిథిలస్థితికి చేరాయి. అఖండ గోదావరి నుంచి బొబ్బర్లంక ప్రధాన కాలువ ద్వారా లొల్లలాకుల వద్ద మూడు కాలువలుగా విడిపోయి 16 మండలాల్లో రెండు లక్షల ఎకరాలకు సాగు నీరందిస్తుంది. అమలాపురం, ముక్తేశ్వరం, గన్నవరం కాలువల ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఆధునికీకరణ పనుల ఊసే లేదు. షట్టర్ల మరమ్మతులకు నిధుల్లేవ్.. కాలువల వద్ద అవుట్‌ఫాల్ స్లూయిజ్‌లు దెబ్బతిన్నాయి. ఈ వేసవిలో ఆధునికీకరణ పనులకు రూ.60 లక్షలు ప్రతిపాదనలు పంపించారు. స్లూయిజ్ మరమ్మతులకు రూ.4.10 లక్షలు నిధులు మంజూరయ్యాయి. లాకుల నిర్వహణకు నిధులివ్వాల్సి ఉంది.

ఎన్జీటీ ఆదేశాలున్నా యథేచ్ఛగా చెరువుల తవ్వకం



అంతర్వేది దేవస్థానం సమీపంలో సముద్ర తీరం వద్ద చెరువు తవ్వుతున్న దృశ్యం

అంతర్వేది, మే16 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానం గ్రామంలో సముద్రతీరం వద్ద ఎన్జీటీ ఆదేశాలు లెక్కచేయకుండా యథేచ్ఛగా ఆక్వా చెరువుల తవ్వకాలు జరుగుతున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా ఆక్వా రైతులు చెరువుల తవ్వకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఎన్జీటీ ఆదేశాల మేరకు చెరువుల తొలగించే ప్రక్రియలో భాగంగా రైతులు మత్స్యశాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో చర్చలు జరిపారు. కలెక్టర్ ఆదేశాలు వచ్చే వరకు ఎటువంటి చెరువులు తవ్వకాలు చేయరాదని అధికారులు ఆదేశాలు జారీచేసినా చెరువులు తవ్వుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. జీఆర్‌జెడ్ పరిధిలో చెరువులు తవ్వకాలకు అనుమతులు లేకపోయినా స్థానిక గ్రామ సచివాలయం మత్స్యకార విభాగం రైతులకు భరోసా ఇస్తున్నట్టు రైతులు వాపోతున్నారు. రాజోలు నియోజకవర్గంలో ఆక్వా చెరువుల అనుమతులకోసం సచివాలయ మత్స్యకార ఉద్యోగులు సర్టిఫికెట్లు జారీ చేస్తామంటూ రైతుల నుంచి వసూళ్లు చేస్తున్నట్టు సమాచారం.



ఆర్తమూరు-అనపర్తి రోడ్డులో తుల్యభాగ డ్రైనుకు చేర్చి రోడ్డు చెంతనే వేసిన చెత్త



ఒత్తిడి నియంత్రణే మార్గం!

నేడు హైపర్‌టెన్షన్ డే

రక్తపోటు నియంత్రణతోనే మనిషికి ఆరోగ్యం
నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు
జీవనశైలిలో మార్పులే కీలకం

ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలలో అధిక రక్తపోటు ఒకటి. ధమనుల గోడలపై రక్త ప్రసరణ వేగం సాధారణంగా ఉండాల్సిన దానికంటే అధికంగా ఉండటాన్ని వైద్య పరిభాషలో హైపర్‌టెన్షన్ అంటారు. ఇదే హై బ్లడ్ ప్రెజర్ (హైబీపీ)కి కారణమవుతుంది. జీవన శైలి, ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి, ఆందోళన తదితర కారణాలతో వచ్చే బీపీ విషయంలో నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. చాలా మంది బీపీని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. నేడు వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా ప్రత్యేక కథనం..

(అంబాజీపేట- ఆంధ్రజ్యోతి)

ప్రతి వ్యక్తికి తమదైన జీవనశైలి ఉంటుంది. ఎవరి ఆహారపు అలవాట్లు వారికుంటాయి. దైనందిన జీవితంలో ఆటుపోట్లు ఎవరికైనా ఆటుపోట్లు తప్పవు. ఈ క్రమంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి.. ఆయా వ్యక్తులపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఆరోగ్యంపై చూపే ప్రభావం తదనంతర పరిణామాలకు కారణమవుతుంది. హైబీపీ వంటి అనారోగ్య పరిస్థితులకు హేతువవుతుంది. చివరిగా ప్రాణాంతక పరిస్థితులకు దారితీసే గుండెపోటుకూ దారితీస్తుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో లక్షలాది మంది రక్తపోటు(హైబీపీ)తో బాధపడుతున్నట్లుగణాంకాలు చెబుతున్నాయి. ఒక్క డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో సుమారు 15 లక్షల మంది జనాభా ఉండగా, సుమారు మూడు లక్షల మంది వరకూ రక్తపోటుతో బాధపడుతున్నట్టు అంచనా. ప్రభుత్వం ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటివరకూ 90,225 మంది నమోదుకాగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు రెండు లక్షల మందికిపైగా రక్తపోటు నియంత్రించేందుకు మందులు వాడుతున్నట్టు అంచనా. ప్రతి నెల సచివాలయాల్లో 104 సిబ్బంది ద్వారా ఆయా గ్రామాల్లోని కొంతమంది బీపీ చెక్ చేయించుకుని ప్రభుత్వం అందిస్తున్న మందులను వాడుతున్నారు.

అధిక ఒత్తిడితో రక్తపోటు..

మారిన జీవన పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగులు, వ్యాపారస్తులు నిత్యం చేసే పనుల్లో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ఉద్యోగులు తమ లక్ష్యాలను సాధించేందుకు అదనంగా కష్టపడుతున్నారు. ఈ క్రమంలో సరైన నిద్రలేకపోవడంతోపాటు పని ఒత్తిడితోనే జీవనం సాగిస్తున్నారు. శారీరక శ్రమ లేకపోవడం, స్థూలకాయం, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం, నిద్రలేమి ఇవన్నీ కూడా హైబీపీకి కారణాలుగా మారాయి. అధిక ఉప్పుతో కూడిన కల్తీ ఆహార పదార్థాలు తీసుకోవడం మరో కారణం.

రక్తపోటు లక్షణాలు ఇలా..

అధిక బీపీ ఉన్నవారికి తీవ్రమైన తలనొప్పి వస్తుంది. పనిలో అలసట, వికారం, వాంతులు, తల తిరగడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. అధిక రక్తపోటు ఉండే వారికి కంటిచూపు దెబ్బ తినే ప్రమాదం ఉంది. ఛాతిలో నొప్పి వచ్చి గుండెపోటుకు గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువే. కొద్దిమందిలో ముక్కు నుంచి రక్తం కారుతుంది. నిద్రలో అతిగా గురక వస్తే హైబీపీకి కారణంగా చెప్పవచ్చు. రాత్రివేళ తరచూ తలనొప్పి రావడం ఒక లక్షణం.



అంబాజీపేటలో బీపీ చెక్ చేస్తున్న వైద్యుడు శ్రీనివాస్

బీపీని కంట్రోల్ చేసేందుకు..

రోజూ శరీరానికి తగిన విధంగా వ్యాయామం చేయాలి. కొవ్వు పదార్థాలు ఎక్కువగా వినియోగించకూడదు. మద్యం, సిగరెట్ తాగే అలవాట్లు ఉండే మానుకోవాలి. ఆహారంలో ఉప్పు రోజుకి 5 గ్రాములు కన్నా ఎక్కువగా తీసుకోరాదు. అధిక బరువు లేకుండా చూసుకోవాలి. 30 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కనీసం నెలకొకసారి బీపీని చెక్ చేయించుకోవాలి. ముఖ్యంగా జీవన శైలిలో ఒత్తిడిని అధిగమించే మార్పులు చేసుకుంటూ ముందుకెళ్లాలి.

అప్రమత్తత అవసరం..



అధిక రక్తపోటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. బీపీని నియంత్రణలో ఉంచుకుంటే మనిషి ఆరోగ్యానికి ఇబ్బంది ఉండదు. అలా కాకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రాణానికే ప్రమాదం. సరైన వ్యాయామం, ప్రశాంతమైన జీవన శైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అదేవిధంగా ఆహారపు అలవాట్ల విషయంలో నియంత్రణ ఉండాలి. అలాగే బీపీ ఉన్న వారు వైద్యులతో తరచు చెక్ చేయించుకోవడం తప్పనిసరి.

- డాక్టర్ వై.బాలసుబ్రహ్మణ్యం, వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బెండమూర్లంక

అందమే పుష్పాలు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లి లోని నల్లావారిపేటలో విశ్రాంత బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి గంటి సత్యనారాయణ పెరట్లో మే పుష్పాలు వికసించాయి. ఇవి చుట్టుపక్కల వారిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

ముమ్మిడివరం (ఆంధ్రజ్యోతి)

సర్టిఫికెట్ ధ్రువీకరణ చేయించుకోండి

కార్పొరేషన్ (కాకినాడ), మే 16 (ఆంధ్రజ్యోతి): కాకినాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో 2025-2026 సంవత్సరానికి ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దగ్గరలోని ఏదైనా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ లేదా జిల్లా ఉపాధి కార్యాలయం, అమలాపురంలో ఏర్పాటు చేసిన వెరిఫికేషన్ కేంద్రంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆన్‌లైన్ నమోదుపత్రంతో ఈనెల 26న సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చేయించుకోవాలని కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాలవర్మ తెలిపారు.సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకోని అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు అర్హులుకారని తెలిపారు. 555మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని వీరిలో 118 దరఖాస్తుదారులు మాత్రమే పరిశీలన చేయించుకున్నారన్నారు. మిగిలిన 437 కూడా దరఖాస్తులు పరిశీలన చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08842348182, 9440408182 నెంబర్లను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ ఐటీఐల్లో ప్రవేశానికి ఈనెల 24తో గడువు ముగుస్తుందని ప్రిన్సిపాల్ వేణుగోపాలవర్మ పేర్కొన్నారు.

స్త్రీశక్తితో సమాజ పురోగతి

సేవికా సమితి రాష్ట్ర కార్యవాహిక ఉజ్వల.. మహిళ పథ సంచలన ర్యాలీ



రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న మహిళ పథ సంచలన ర్యాలీ

రాజమహేంద్రవరం కల్చరల్, మే 16(ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి కుటుంబానికి, దేశానికి స్ఫూర్తిదాయకమని, స్త్రీ శక్తి మేల్కొంటే సమాజం పురోగతి చెందుతుందని సేవికా సమితి రాష్ట్ర కార్యవాహిక ఉజ్వల అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణే ప్రధానంగా సేవికా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళ పథ సంచలన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు నుంచి మొదలైన ఈ ర్యాలీ వై-జంక్షన్‌లోని అబ్దుల్ కలామ్ విగ్రహం మీదుగా జాంపేటలోని గాంధీ బొమ్మ నుంచి తిరిగి ప్రకాష్‌నగర్‌కు చేరింది. ఈ సందర్భంగా ఉజ్వల మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణే ధ్యేయంగా శక్తివంతమైన సమాజ నిర్మాణ కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అఖిల భారత సంచాలిక శాంతక్క, ఆంధ్ర ప్రాంత కార్యవాహిక వెంకటభాను, మహిళలు, సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.

114 ఏళ్ల నాటి వృక్షాలు..

త్వరలో చరిత్రలోకి

- అప్పట్లో కింగ్ జార్జి నాటిన మొక్కలు
- గత వైభవ కమ్మని కావ్యంలోని..
- అపురూపాలు ఒక్కొక్కటిగా చరిత్ర కాగితాల్లోకి



చరిత్రను కాపాడుకోవాల్సిందే.. కాలంలో కలసిపోతే తిరిగి తీసుకురావడం అసాధ్యం. ఈ విషయాన్ని గుర్తెరగని వారు చారిత్రక ఆనవాళ్లను చులకనగా చూస్తుంటారు. ఒక ప్రదేశం గత వైభవానికి చారిత్రక ఆనవాళ్లే ప్రతీక. ఈ రుజువులను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంటుంది. ఇదంతా ఎందుకంటే.. రాజమహేంద్రవరం వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ప్రదేశం. గ్రామంగా ఆరంభమై ఎన్నో మైలురాళ్లు దాటుకొని, మరెన్నో కలికితురాయిరాళ్లను తన కీర్తి కిరీటంలో ఇముడ్చుకొంది. ఎందరో రాజులు, మరెందరో కవులు, మహానుభావులు కదలాడిన నేల నేటికీ సాంస్కృతిక రాజధానిగా విలసిల్లుతోంది. అందుకే గత వైభవ కీర్తులతో కమ్మని కావ్యమని కీర్తించారో కవి. ఆ కావ్యానికి చారిత్రక ఆనవాళ్లే ఆయువు పట్టు. ఆలాంటివి అభివృద్ధిలో ఒక్కొక్కటిగా కలిసిపోయి కనుమరుగవుతున్నాయి. రాజమహేంద్రవరాన్ని రాజరాజ నరేంద్రులు పాలించాడు. అప్పట్లో పెద్ద పెద్ద ప్రాకారాలతో కోట ఉండేది. ఆ కోటకు సంబంధించిన కందకం పేరుతోనే ప్రస్తుతం కందకం రోడ్డు అని పిలుస్తున్న ప్రాంతం ఉంది. ఆ కందకం అవశేషాన్ని రైల్వే బ్రిడ్జి నిర్మాణం సమయంలో తొలగించారు. ఇప్పుడు మనం కంబాల చెరువు-లాలాచెరువు రోడ్డును సెంట్రల్ జైలు రోడ్డు అంటున్నాం. కానీ అది ఒకప్పుడు గ్రాండ్ ట్రంక్ (జీఎన్‌టీ) రోడ్డు. నేషనల్ హైవేలు.. అసలు రహదారులే సరిగా లేని రోజుల్లో లాలాచెరువు వైపు నుంచి నేరుగా లాంచీల రేవుకు ఈ రహదారి ఉండేది. ఆ రోజుల్లో అంటే పట్టణంగా పరిణతి చెందక ముందు ఈ రహదారే ప్రధాన రవాణా మార్గం. రాజులు, జమిందారులు, బ్రిటిషర్లు.. ఇలా ఎవరు రాజమహేంద్రవరం రావాలన్నా అటు నుంచి గోదావరిని దాటాల్సిందే. అలా వచ్చిన తర్వాత టాంగాలో జీఎన్‌టీ రోడ్డు గుండా వెళ్లేవారు. కానీ జీఎన్‌టీ రోడ్డు పోస్టాఫీసు, వై.జంక్షన్‌లో ఓ రెండేళ్ల కిందట లైటింగ్‌తో ఏర్పాటుచేసిన బోర్డు తప్ప గత వైభవ ఆనవాళ్లేమీ కనిపించవు. ఇప్పుడు మనం చెప్పుకుంటున్న పుష్కరాల రేవు ఒకప్పటి పుష్పగిరి. ఇక్కడ ఉన్న గుట్టకు ఆ పేరు ఉండేది. ఇక్కడే బౌద్ధ చిహ్నాలు కూడా ఉన్నాయి. వాటిని ధ్వంసానికే వదిలేశారు. చివరిగా రికార్డు అయిన సతీసహగమనానికి రాజమహేంద్రవరం కోటిలింగాల ఘాట్ మౌనసాక్షి. దానికి సంబంధించిన సమాధిని పుష్కరఘాట్ సమీపంలోని వాటర్ వర్క్స్ ఎదురుగా చూడొచ్చు. తుప్పలతో నిండిన ఆ సమాధి దుస్థితిని ఒకప్పుడు 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకురాగా పునరుద్ధరించారు. ఇలా చెప్పుకుంటూపోతే రాజమహేంద్రవరం చరిత్రకు సంబంధించిన ఎన్నో ఎంతో అపురూపమైన అవశేషాలు, రుజువులు చరిత్ర కాగితాల్లోకి ఎక్కేశాయి. ఇప్పుడు సెంట్రల్ జైలు రోడ్డులోని పచ్చటి మర్రి చెట్లు కూడా త్వరలోనే కనుమరుగు కానున్నాయని తెలుస్తోంది. రోడ్డు వెడల్పు చేయడంలో భాగంగా వీటిని తొలగించే ఆలోచన చేస్తున్నారు. వందల ఏళ్ల కిందట కాదు.. ఓ 20 ఏళ్ల కిందట ఈ రహదారిలో వెళుతుంటే ఆ చెట్లు పచ్చని పరదా పరచినట్టుగా ఉండేవి. ఓ చిట్టడవిని తలపిస్తూ ఎంతో నీడ నిచ్చేవి. ఈ చెట్లకు సుమారు 115 ఏళ్ల చరిత్ర ఉంది. ఇప్పటి సెంట్రల్ జైలు ఒకప్పటి ఫ్రెంచి పాలకుల గుర్రపుశాల. తర్వాత కాలక్రమేణా దీనిని బ్రిటిషర్లు జైలుగా మార్చారు. అలా ఇప్పుడు చూస్తున్న రూపు సంతరించుకొంది. గత పుష్కరాలకు మార్పులు చేసే వరకూ ఆనాటి పెద్ద జైలు తలుపు ఉండేది. తర్వాత అదీ కనుమరుగైంది. మనం బ్రిటిషర్ల పాలనలో ఉండే సమయంలో భారతదేశ ఐదో బ్రిటిష్ చక్రవర్తిగా జార్జ్ ఫ్రెడరిక్ ఎర్నెస్ట్ ఆల్బర్ట్(కింగ్ జార్జ్) 1910లో బాధ్యతలు చేపట్టాడు. తర్వాత ఆయన 1911 డిసెంబరు 12న జైలు సందర్శనకు ఇక్కడికి వచ్చాడు. రాకకు గుర్తుగా ఈ చెట్లను నాటారని ఆనాటి శిలాఫలకం ద్వారా తెలుస్తోంది. ఆ శిలాఫలకం గత పుష్కరాల ముందు వరకూ ఉండేదని చెబుతారు. తర్వాత కాలగర్భంలో కలిసిపోయింది. ఈ చెట్లు కూడా కాలగర్భంలో కలిసిపోతే రాజమహేంద్రవరం చారిత్రక సజీవ అవశేషాలు దాదాపుగా కనుమరుగైపోయినట్టే. అదే జరిగితే ఆనాటి వైభవాన్ని పిల్లలకు మాటల్లో చెప్పి పుస్తకాల్లో చూపించడం తప్ప రుజువును కళ్ల ముందుకు తీసుకురావడం అసాధ్యం.



సెంట్రల్ జైల్ రోడ్డులో వందేళ్లకు పైబడిన మహా వృక్షాలు



సెంట్రల్ జైల్లో బ్రిటిష్ భారతదేశపు చక్రవర్తి కింగ్‌జార్జ్ 5 నాటిన వృక్షానికి సంబంధించిన శిలాఫలకం

- రాజమహేంద్రవరం (ఆంధ్రజ్యోతి)

గ్రామోత్సవాలకు కాంస్య రథం వితరణ

రూ.8లక్షల వ్యయంతో సమకూర్చిన దొరబాబు సుమ దంపతులు



కాంస్య రథాన్ని అందజేస్తున్న దొరబాబు సుమ దంపతులు

అనపర్తి, మే 16 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో వేంచేసియున్న పలు ఆలయాలలో ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవాలు నిర్వహించేందుకు వీలుగా గ్రామానికి చెందిన సత్తి వీరవెంకట సత్యనారాయణ రెడ్డి(దొరబాబు) సుమ దంపతులు రూ.8 లక్షల వ్యయంతో సమకూర్చిన కాంస్య రథాన్ని శుక్రవారం గ్రామంలోని దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ తన తండ్రి సత్తి సూర్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం తమ కుటుంబ సభ్యులు ఈ రథాన్ని బహూకరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని నూతన కాంస్య రథంలో ఊరేగించి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

సత్యదేవుడి సన్నిధిలో ఆర్జితసేవలు పునఃప్రారంభం

అన్నవరం, మే 16(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో స్వామి వారి దివ్యకల్యాణోత్సవాలు సందర్భంగా నిలుపుదల చేసిన ఆర్జితసేవలు పునః ప్రారంభం అయ్యాయి. దీనిలో భాగంగా శుక్రవారం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో చండీ హోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజతో కార్యక్రమం ప్రారంభించారు. అమ్మ వారికి చండీ, సప్తసతి పారాయణాలు, మూలమంత్ర జపములు పఠించారు. 11గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేద పండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, చైర్మన్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

శృంగేరీ పీఠాధిపతుల సలహాలతోనే..

అన్నవరం దేవస్థానంలో ఉత్సవాల సమయంలో పలు ఆర్జితసేవలు నిలుపుదల విషయంలో గందరగోళ పరిస్థితులు తలెత్తుతున్నాయి. వైదిక కమిటీ కూడా ఒక్కోసారి ఒక్కో నిర్ణయాన్ని వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటివరకు కల్యాణోత్సవాల సమయంలో వనదుర్గ ఆలయంలో చండీ,ప్రత్యంగిర హోమాలు ఎప్పుడు నిలుపుదల చేయలేదు. ఈ ఏడాది నిలుపుదల చేయగా అవి వివాదాస్పదమయ్యాయి. దీంతో సరైన ప్రణాళికలతో శృంగేరీ పీఠాధిపతుల సలహా తీసుకుని దానిని ప్రామాణికంగా బావించి ప్రతీఏటా వారి సూచనను అమలు చేయాలని చైర్మన్ రోహిత్, ఈవో సుబ్బారావు వైదిక కమిటీకి సూచించారు.

పాలమూరు హెల్త్ క్లినిక్‌లో తనిఖీలు

- 'కాలం చెల్లిన మందులు' వార్తలపై స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ
- బాధ్యులపై చర్యలు తప్పవు: జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ కోమలి



కాలం చెల్లిన మందులను పరిశీలిస్తున్న డాక్టర్ కోమలి

అనపర్తి, మే 16 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో కాలం చెల్లిన మందులపై మీడియాలో వచ్చిన కథనాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్పందించింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ కోమలి, డీపీఎంవో డాక్టర్ శ్రీవల్లి తదితరులు హెల్త్ క్లినిక్‌లో తనిఖీలు నిర్వహించి కాలం చెల్లిన మందులను గుర్తించారు. ఈ సందర్భంగా క్లినిక్‌లో ఉన్న కాలం చెల్లిన మందుల వివరాలను నమోదు చేసుకుని సిబ్బందిని విచారించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోమలి మాట్లాడుతూ మీడియాలో వచ్చిన కథనాలతో డీఎంఅండ్‌హెచ్‌వో ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామని, తనిఖీల్లో కాలం చెల్లిన మందులను గుర్తించామన్నారు. ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు చేస్తున్నప్పటికీ కొన్ని చోట్ల బాధ్యతారాహిత్యం కనబడుతోందన్నారు. జిల్లాలో మిగిలిన చోట్ల కూడా పరిస్థితులపై ఆరా తీస్తున్నామని బాధ్యులపై చర్యలు తప్పవని ఆమె అన్నారు. పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని అన్నారు. ఈ తనిఖీల్లో కుతుకులూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం



ఉగ్రవాదులకు, పాకిస్తాన్‌కు ఆపరేషన్ సిందూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు సంఘీభావంగా శుక్రవారం సాయంత్రం కాకినాడ నగరంలో నిర్వహించిన తిరంగ్ ర్యాలీ విజయవంతమైంది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ మెయిన్‌రోడ్‌లోని టుటౌన్ సెంటర్ నుంచి బయలుదేరిన ఈ ర్యాలీ బాలాజీ చెరువు సెంటర్ వరకు కొనసాగింది. ర్యాలీలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అతిథులుగా పాల్గొన్నారు.

-కాకినాడ సిటీ

పుష్పాల కనువిందు

అంబాజీపేట, మే 16(ఆంధ్రజ్యోతి): మండు వేసవిలో ఆహ్లాదంగా ఉండే పచ్చని చెట్ల మధ్య పసుపు, ఎరుపు రంగుల పుష్పాలతో చెట్లు కనువిందు చేస్తున్నాయి. అంబాజీపేట మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న ఎర్రటి పువ్వులు, పసుపు రంగు(రేలా పుష్పాలతో ఉన్న చెట్లు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఈచెట్ల అందాలను చూడాల్సిందే.





విపత్తులను ఎదుర్కొందాం


కాకినాడలో మాక్ డ్రిల్ దృశ్యాలు

కాకినాడలో మాక్ డ్రిల్

ప్రమాద పరిస్థితులను కళ్లకు కట్టినట్టు చూపించిన అధికారులు

కలెక్టరేట్ (కాకినాడ), మే 16 (ఆంధ్రజ్యోతి): అనుకోని విపత్తులు సంభ వించినప్పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిమాపక, ఎస్‌డీఆర్‌ఎఫ్, పోలీసులు, వైద్య-ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. సహాయక చర్యల్లో భాగంగా మెట్లు, నిచ్చెనల ద్వారా గాయపడిన వారిని తీసుకువచ్చి తాత్కాలిక వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స అందించి వెంటనే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. కలెక్టరేట్ పై అంతస్తులో అగ్ని ప్రమాదం సంభవించినట్టు చూపించి నిచ్చెన ఆసరాగా భవనం పైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్న వారిని కిందికి తీసుకొచ్చి వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలను కళ్లకు కట్టినట్టు చూపించారు. వీటిని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా స్వయంగా పర్యవేక్షించారు. కలెక్టరేట్ ఆవరణలోని కమాండ్ కంట్రోల్ రూమ్ భవనంలో కొంత భాగం కూలినట్టు చూపించి అందులో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలో వివరించారు. భవనం కూలిపోయిన తర్వాత అందులో ఎంత మంది చిక్కుకున్నారో తెలుసుకునేందుకు కెమెరాలు వినియోగించారు. చిక్కుకున్న వారిని శబ్దాల ద్వారా గ్రహించి రక్షించేందుకు గోడను కట్టర్ల ద్వారా కట్ చేసి దాని ద్వారా భవనంలోకి ప్రవేశించి లోపల ఉన్నవారిని స్ట్రెచర్లపై తరలించారు. అపస్మారక స్థితిలో ఉన్న వారికి సీపీఆర్ చేసి అంబులెన్సుల్లో ఆసుపత్రికి తరలించారు.


మాక్ డ్రిల్‌ను పర్యవేక్షిస్తున్న జేసీ రాహుల్ మీనా

మాక్ డ్రిల్స్‌తో ప్రజల అప్రమత్తం : జేసీ

ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు మాక్ డ్రిల్స్ ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు, 3వ బెటాలియన్ ఎస్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ మోహన్‌రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాజేష్, డీఈవోసీ నోడల్ అధికారి భారతి, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ నాగార్జున, డీపీవో రవికుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కిలేడీలు అన్నవరంలో దొరికారు!

- బస్సుల్లో ప్రయాణికుల ఆభరణాలు దొంగిలిస్తున్న అత్తాకోడళ్ల అరెస్టు
- 60 గ్రాముల బంగారం, రూ.1.50 లక్షల నగదు స్వాధీనం

అన్నవరం, మే 16 (ఆంధ్రజ్యోతి): వారిద్దరూ కిలేడీలు. దొంగతనానికి నిర్ణయించుకున్నారంటే ఎంతదూరమైనా ప్రయాణిస్తారు. ప్రధానంగా ఆర్టీసీ కాంప్లెక్స్‌లలో ప్రయాణికుల ఆభరణాలు, నగదు తస్కరించడమే లక్ష్యంగా పెట్టుకుని చాకచక్యంగా ప్రయాణికులతో మాటలు కలిపి దృష్టిమరలిచి నగదు, ఆభరణాలు తీసుకుపోతుంటారు. అలాంటి అత్తాకోడళ్లను కాకినాడ జిల్లా అన్నవరంలో పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే విజయవాడ రామవరప్పాడుకు చెందిన నక్కా వెంకటలక్ష్మి (21), నక్కా మంగ (45) అత్తాకోడళ్లు. వీరు రద్దీగా ఉండే బస్సుల వద్ద ప్రయాణికుల ఆభరణాలు, బ్యాగ్‌లలో నగదుపై కన్నేసి వారితో మాటలు కలిపి దృష్టి మరల్చి తస్కరించి వెంటనే దిగిపోతారు. దీంతో వారిపై నిఘాపెట్టిన పోలీసులు అన్నవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అరెస్టు చేసి 60 గ్రాముల బంగారం, రూ.1.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్టు ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు తెలిపారు. వీరు అన్నవరం, ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల్లో నిందితులని తెలిపారు. రిమాండ్‌కు ప్రత్తిపాడు కోర్టుకు తరలించామన్నారు. సమావేశంలో అన్నవరం ఎస్ఐ హరిబాబు తదితరులున్నారు.


నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలతో ప్రత్తిపాడు సీఐ

తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలు

- ఇద్దరి అరెస్ట్ • రూ.11లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం


రాజోలులో వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

రాజోలు, మే 16 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా రాజోలు పోలీసుస్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరినీ రాజోలు పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం రాజోలు సర్కిల్ పోలీసుస్టేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్, ఎస్ఐ బి.రాజేష్‌కుమార్ ఈ వివరాలను తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా కోడూరుకు చెందిన బోరాబత్తుల ఆంజనేయులు, తణుకుకు చెందిన వడ్లపాటి విజయ్‌జోషి గత 4 నెలల నుంచి రాజోలు, తాటిపాక మఠం, పొన్నమండ, శివకోడు, ఆత్రేయపురం గ్రామాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. శివకోడు బైపాస్ రోడ్డులో బస్‌స్టేషన్ వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.11లక్షల విలువచేసే 112 గ్రాముల బంగారం, రెండు కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మెకానిక్ మృతి

కొవ్వూరు, మే 16 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని మెకానిక్ మృతి చెందినట్టు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు పట్టణానికి చెందిన పత్తిగుళ్ళ నాగరాజు హోండా షోరూంలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 15వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి బయటకు వస్తుండగా కొవ్వూరు డిపోకు చెందిన బస్సు ఏలూరు నుంచి తిరిగి వస్తూ ఢీకొని నాగరాజు పైనుంచి వెళ్లిపోవడంతో తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద లభించిన ఫోన్‌నెంబరు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య దేవి, కుమారుడు సాయిరామ్, కుమార్తె యమున స్వప్నమాధురి ఉన్నారు. అతడికు మారుడు అందించిన ఫిర్యాదుపై ఏఎస్ఐ జి.ప్రకాష్ కేసు నమోదుచేసినట్టు సీఐ తెలిపారు.


మృతిచెందిన నాగరాజు


ఫైల్‌ఫొటో

రెండు లారీలు ఢీ

దేవరపల్లి, మే 16(ఆంధ్రజ్యోతి): ఇనుప ఊచలతో నిలిచి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ వేగంగా ఢీకొనడంతో క్యాబిన్‌లోకి ఊచలు దూసుకెళ్లాయి. ఈ ఘటన శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం గౌరీపట్నం శివారులో జరిగింది. రాజమండ్రి వైపు నుంచి దేవరపల్లి వైపు వస్తున్న ఐరన్ ఊచల లారీ రిపేరు రావడంతో నిలిచిపోయింది. రాజమండ్రి వైపు వస్తున్న మరో లారీ ఎదురుగా ఉన్న లారీని ఢీకొనడంతో క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్‌కు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. గాయపడిన క్లీనర్‌ను గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.


క్యాబిన్‌లోకి దూసుకెళ్లిన ఇనుప ఊచలు

పుట్టినరోజు వేడుకకు వచ్చి...

గోదావరిలో యువకుడు గల్లంతు


జగపతిబాబు (ఫైల్)

ఆత్రేయపురం, మే 16 (ఆంధ్రజ్యోతి): గౌతమి గోదావరి నదిలో ప్రమాదవశాత్తు యువకుడు గల్లంతయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరానికి చెందిన తలపాకుల జగపతిబాబు(జోని) (20) హైదరబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. కోనసీమ జిల్లా ఆత్రేయపురం ఉల్లిపేటలో తన మేనమేమ కుమారుడు పుట్టినరోజు వేడుకకు శుక్రవారం వచ్చాడు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటల సమయంలో గౌతమి నది తీరానికి బహిర్భూమికి వచ్చి ప్రమాదవశాత్తు కాలుజారి గోదావరిలో గల్లంతయ్యాడు. స్థానికులు గోదావరిలో పడవల ద్వారా గాలింపు చర్యలు చేపట్టినా ఎంతకీ ఆచూకీ లభ్యంకాలేదు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జగపతిబాబు మేనేమామ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి


మరణించిన శ్రీను

ఆలమూరు, మే 16 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ ఏటిగట్టు వద్ద అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందాడు. ఆలమూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రావులపాలెం గ్రామానికి చెందిన కుడిపూడి శ్రీను (39) జొన్నాడ గోదావరి ఒడ్డున మృతిచెంది ఉన్నట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. శ్రీను తండ్రి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఆలమూరు ఏఎస్ఐ సూర్యచంద్రరావు తెలిపారు. మృతదేహం వద్ద వివరాలు సేకరించి శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

డివైడర్‌ను ఢీకొని గాయాలు


గాయాలపాలైన పవన్

గండేపల్లి, మే 16 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ శివారున బొర్రంపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదంలో కిర్లంపూడి మండలం శ్రీరంగపట్నంకు చెందిన పవన్ తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం.. పవన్ తన స్నేహితుడు ప్రసాద్‌తో కలిసి కొత్త మోటార్‌బైక్ కొనుగోలు చేసేందుకు రాజమండ్రి వెళ్లి కొనుక్కుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. కొత్త వాహనాన్ని పవన్ డ్రైవ్ చేస్తుండగా బొర్రంపాలెం వద్ద బైక్ డివైడర్‌ను ఢీన్నాడు. దీంతో పవన్ తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం జగ్గంపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

బైక్‌ల దొంగ అరెస్టు

జగ్గంపేట, మే 16 (ఆంధ్రజ్యోతి): మోటారు సైకిళ్ల దొంగను జగ్గంపేట పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. గంగవరం మండలం రామదేవపురం గ్రామానికి ఎస్.రామకృష్ణ కొంతకాలంగా మోటారుసైకిళ్ల దొంగతనం చేస్తున్నాడు. అతడిని పోలీసులు అరెస్టు చేసి 5 మోటారు సైకిళ్ల స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది.

భక్తుల సౌకర్యాల కల్పనలో

అలసత్వం ప్రదర్శించొద్దు

- నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై తీవ్రమైన చర్యలు
- అన్నవరం దేవస్థానం ఈవో

అన్నవరం, మే 16 (ఆంధ్రజ్యోతి): సుదూర ప్రాంతాల నుంచి సత్యదేవుడి దర్శనానికి విచ్చేసే భక్తుల సౌకర్యాల కల్పన, వారి సందేహాలను నివృత్తి చేయడంలో సిబ్బంది అలసత్వం ప్రదర్శించవద్దని అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు ఆదేశించారు. శుక్రవారం దేవస్థానం ఏఈవోలు, సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేశారు. ప్రధానంగా గురువారం దేవదాయ కమిషనర్, ప్రిన్స్‌పల్ సెక్రటరీలు సమీక్షలో ప్రధాన దేవాలయాల ఈవోలు పాల్గొనగా వాటి విషయాలను శుక్రవారం ఈవో వివరించారు. సింహాచలం దేవస్థానంలో జరిగిన ఘటన అక్కడ ప్రస్తావనకు వచ్చిందని, కేవలం రూ.2.50 లక్షల పనుల్లో నాణ్యతలేమితో పలువురు ప్రాణాలు కోల్పోయారని ఇది నిర్లక్ష్యంతో జరిగినదని రిపోర్టులో పేర్కొన్నారని, ఈ విషయంలో అన్నవరం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు ప్రతీ పనిలో స్వీయ పర్యవేక్షణ చేయడంతో పాటు నాణ్యత విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం దేవదాయశాఖ మీద దృష్టిసారించిన నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఐవీఆర్ఎస్ సర్వేలో అన్నవరం దేవస్థానం ప్రథమస్థానం రావడానికి ప్రతి ఒక్క ఉద్యోగి సమష్టిగా పనిచేయాలని ఈవో సుబ్బారావు సూచించారు.

ఇంటర్ విద్యార్థులకు

ఇన్విజిలేటర్ల స్లిప్‌లు

- ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలో వెల్లడి
- చర్యలకు ఆదేశం

అన్నవరం, మే 16 (ఆంధ్రజ్యోతి): విద్యాబుద్ధులు చెప్పాల్సిన అధ్యాపకులే విద్యార్థులను పక్కదారి పట్టించారు. వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానం ఇంటర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయి. గురువారం కళాశాలకు వచ్చిన స్క్వాడ్‌ను చూసి సంబంధిత పాఠ్యాంశాన్ని బోధించే ఒక ఇన్విజిలేటర్ అనుమానాస్పదంగా వ్యవహరించడంతో శుక్రవారం ముగ్గురు ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు నేరుగా పరీక్షహాల్‌కు చేరుకోగా ఒక ఇన్విజిలేటర్ చేతిలో స్లిప్‌లు ఉండడం, మరొక ఇన్విజిలేటర్ వారిపై దరుసుగా మాట్లాడడంతో విషయం బయటపడింది. దీంతో వారిద్దరిపై చర్యలకు ఫ్లయింగ్‌స్క్వాడ్ రిఫర్ చేశారు. ముందుగా వారిని రిలీవ్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో శనివారం ఇద్దరి ఇన్విజిలేటర్ల వివరణ తీసుకునేందుకు కాకినాడ రమ్మని, వారిపై దేవస్థానం ఈవో చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డు కాకినాడ కన్వీనర్ ఉత్తర్వులు జారీచేశారు.

పిడుగుపాటుకు మత్స్యకారుడి మృతి


లీలాకృష్ణ (ఫైల్)

ఉప్పలగుప్తం, మే 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయతీ వాసాలతిప్పకు చెందిన కర్రి లీలాకృష్ణ (39) శుక్రవారం పిడుగుపాటుకు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లీలాకృష్ణ చెరువుల వద్దకు చేపలు వేటాడేందుకు వెళ్లిన సమయంలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య గంగాభవానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు స్టేషన్ ఇన్‌చార్జి హరనాథ్ తెలిపారు. అమలాపురం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టంనిర్వహించామన్నారు.

రేగడిపాలెంలో ఐదు పశువులు..

వై.రామవరం, మే 16(ఆంధ్రజ్యోతి): పిడుగు పడి ఐదు పశువులు మృత్యువాత పడిన ఘటన అల్లూరి జిల్లా వై.రామవరం మండలంలో జరిగింది. మండలంలోని కె.యర్రగొండ పంచాయతీ రేగడిపాలెం గ్రామసమీపంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురవగా పొలాల్లో మేస్తున్న పశువులు మామిడిచెట్టు కిందకు చేరగా పిడుగు పడి నాలుగు ఎడ్లు, ఒక ఆవు మృతిచెందాయి. వీటిలో రేగడిపాలెం వెదుళ్ల చంద్రారెడ్డికి చెందిన రెండు, వెదుళ్ల బుల్లబ్బాయిరెడ్డికి చెందిన ఒకటి, వెదుళ్ల లచ్చిరెడ్డికి చెందిన ఒకటి, రాకోట వెంకటరెడ్డికి సంబంధించి ఒక పశువు ఉన్నట్టు కె.యర్రగొండ సర్పంచ్ వెదుళ్ల సత్యనారాయణ పేర్కొన్నారు సుమారు రూ.3లక్షలు నష్టం ఉంటుందని, బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలంటూ సర్పంచ్ అధికారులను కోరారు.


రేగడిపాలెంలో పిడుగుపాటుకు మృతిచెందిన పశువులు

పెళ్లిలో పాటల కోసం కొట్లాట

- డీజే విషయంలో దాడికి దిగిన పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు బంధువులు
- 20మందికి గాయాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు



దాడిలో గాయపడిన ఇరువర్గాల బంధువులు

పెద్దాపురం, మే 16 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.రాగంపేటలో జరిగిన ఓ వివాహ వేడుకలో పెళ్లి కొడుకు, పెళ్లి కూతురు బంధువులు డీజే సాంగ్స్ కోసం చితకొట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జి.రాగంపేటకు చెందిన పెళ్లి కుమారుడికి ఐ.పోలవరం మండలం గుత్తుల వేమవరం గ్రామానికి చెందిన పెళ్లి కుమార్తెకు శుక్రవారం గ్రామంలో పెళ్లి వేడుక జరిగింది. అయితే డీజే సాంగ్స్ విషయంలో ముందు ఇరువర్గాల మధ్య చిన్నపాటి ఘర్షణ జరిగింది. దీంతో ఇరువర్గాల మధ్య గొడవకు దారితీసింది. దీంతో రెండు వర్గాలు ఒకరికొకరు పొట్టుపొట్టుగా కొట్టుకున్నారు. ఈ పరస్పర దాడుల్లో 20మందికి గాయాలయ్యాయి. పెళ్లి బృందం వచ్చిన బస్సు అద్దాలను సైతం ధ్వంసం చేశారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ మౌనిక అక్కడకు చేరుకుని వివరాలను ఆరా తీశారు. దీనిపై ఇరువర్గాల మధ్య కేసు నమోదు చేశారు.

పోశమ్మ గండి వద్ద

పెరుగుతున్న గోదావరి

దేవీపట్నం, మే 16 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరి పోశమ్మ గండి వద్ద నీటి మట్టం పెరుగుతుంది. గత 4 రోజుల నుంచి గోదావరి పరివాహక ముంపు ప్రాంతమైన కొండ మొదలు, తాళ్లూరు నడిపూడి, గొందూరు కచ్చులూరు, మంటూరు, మూలపాడు, అగ్రహారం, దేవీపట్నం, తోయ్యేరు, పూడిపల్లి, పోశమ్మ గండి గ్రామాలకు ఆనుకుని గోదావరి ప్రవహిస్తుంది. దీంతో దండింగ్ వద్ద సీతపల్లి వాగు బ్రిడ్జ్ మునిగిపోవడంతో గండిపై ఉన్న నాలుగు గ్రామాలవారు ఇందుకూరుపేట ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేందుకు రంపచోడవరం నుంచి గోకవరం మీదుగా ఇందుకూరుపేట రావాల్సి వస్తుంది. దీంతో ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ందుకు ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు తెలిపారు. అలాగే పాపికొండల అందాలను తిలకించేదుకు ప్రకృతి ప్రేమికులు అనేక చోట్ల నుంచి వస్తున్నారు.


పోశమ్మ గండి వద్ద గోదావరి ప్రవాహం

సామర్లకోట నుంచి కాకినాడ కలెక్టరేట్ వైపునకు...

21 నుంచి ట్రాఫిక్ మళ్లింపు

గడ్డర్ల ఏర్పాటు నేపథ్యంలో చర్యలు

కలెక్టరేట్ (కాకినాడ), మే 16 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి అచ్చంపేట వరకు నిర్మిస్తున్న భారత్ మాల జాతీయ రహదారి పనుల్లో భాగంగా బ్రిడ్జిలకు గడ్డర్లు ఏర్పాటు నేపథ్యంలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు సామర్లకోట నుంచి కాకినాడ కలెక్టరేట్ వైపునకు వచ్చే కెనాల్ రోడ్డుకు ట్రాఫిక్ మళ్లించినట్టు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. సామర్లకోట రోడ్డు ముత్యాలమ్మ గుడి దగ్గర ఓవర్ బ్రిడ్జి గడ్డర్ లాంచ్ పనుల కారణంగా నాలుగు రోజులు ట్రాఫిక్ నిలుపుదల చేస్తున్నామన్నారు. అచ్చంపేట నుంచి సామర్లకోట వరకు జరుగుతున్న పనుల్లో భాగంగా అచ్చంపేట జంక్షన్‌లో గడ్డర్లు లేపుతున్నందున ఈనెల 27, 28 తేదీల్లో రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు ట్రాఫిక్ మళ్లిస్తామన్నారు. ఈ విషయాన్ని వాహనదారులు గమనించాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఓ ప్రకటనలో కోరారు.

వాలీబాల్ శిక్షణ
మలికిపురం, మే16(ఆంధ్రజ్యోతి): తూర్పుపాలెంలో అడబాల స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు వాలీబాల్ ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారు. జూన్ వరకు శిక్షణ జరుగుతుంది. శిక్షణకు 80మంది వరకు పాల్గొన్నట్టు స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి అడబాల వేణు తెలిపారు. ఉచితంగా భోజన, వసతి ఏర్పాటుచేశారు.

ఆర్థిక సహాయం
అమలాపురం రూరల్, మే 16(ఆంధ్రజ్యోతి): గేదెల్లంకకు చెందిన యువతిగుత్తాల అశ్విత కిడ్నీ సమస్యతో బాధపడుతుండడంతో ఆమెకు దళితసేన ఆర్థిక సహాయం అందించింది. దళితసేనకు చెందిన అధ్యక్షుడు డేవిడ్అంబేడ్కర్, సాపే రమేష్, వాకపల్లి హరీష్‌లు ఆమెకు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

- మలేరియా జిల్లా అధికారి వెంకటేశ్వరరావు
- డెంగ్యూపై అవగాహన ర్యాలీలు


అంబాజీపేట: టైర్లలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వ్యాప్తి ఎలా చెందుతుందో వివరిస్తున్న వెంకటేశ్వరరావు

అంబాజీపేట, మే 16(ఆంధ్రజ్యోతి): నివాస ప్రాంతాల మధ్య మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని దీని వల్ల దోమల వ్యాప్తి చెందకుండా ఉంటాయని మలేరియా జిల్లా అధికారి నక్కా వెంకటేశ్వరరావు సూచించారు. అంబాజీపేట పీహెచ్‌సీ పరిధిలోని మెట్లకాలనీలో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సీహెచ్‌వో బి.అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దోమలు నివారణకు చర్యలు తీసుకుంటే వ్యాధులు వ్యాప్తి చెందవన్నారు. ఇళ్ల మధ్య ఉన్న టైర్లు, కొబ్బరిబొండాలు, రుబ్బురోళ్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ టైగర్‌దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరంతో ఎక్కువ రోజులు బాధపడితే స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. పీహెచ్ఎన్ భూలక్ష్మి, ఎంపీహెచ్ఎస్ ఎన్.మధుబాబు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. అంబాజీపేట, ముక్కామల పీహెచ్‌సీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మురుగునీరు నిల్వలేకుండా చేసుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చునని వైద్యాధికారులు తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ నుంచి వైద్యాధికారి, సిబ్బంది సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

నగరంలో అవగాహన ర్యాలీ
మామిడికుదురు, మే 16(ఆంధ్రజ్యోతి): డెంగ్యూ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో శుక్రవారం పీహెచ్‌సీ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల నిర్మూలనతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యమవుతుందని పీహెచ్‌సీ అధికారిణి డాక్టర్ స్వర్ణలత సూచించారు. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సత్యవతి, సూపర్‌వైజర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
ముమ్మిడివరం, మే 16(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మురుగు నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తపడితే డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునని కొత్తలంక పీహెచ్‌సీ వైద్యాధికారిణ సీహెచ్ ముకుంద పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా కొత్తలంక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి సీహెచ్ ముకుంద ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారిణి ముకుంద మాట్లాడుతూ పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి అనే మూడు పద్ధతుల ద్వారా డెంగ్యూ వ్యాధికి కారకులైన దోమలను వ్యాప్తి చెందకుండా నియంత్రించవచ్చన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కృపాబాయి, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, శాంతకుమారి, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అర్బన్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించారు. ముమ్మిడివరంలో ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ శుక్రవారం డ్రైడేపాటించి ప్రతీఇంటి వద్ద నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ బి.సంపూర్ణ, ఫార్మాశిస్ట్ ఎస్వీడీ సత్యనారాయణ, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తంలో ర్యాలీ
ఉప్పలగుప్తం, మే 16(ఆంధ్రజ్యోతి): జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఉప్పలగుప్తం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమల వ్యాప్తిని అరికడితే డెంగ్యూ అంతర్ధానమవుతుందని నినాదాలు చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి లంకే నాగార్జున, సీహెచ్‌వో ఎం.విజయలక్ష్మి, హెచ్ఎస్ చిట్టిబాబు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవం
అంతర్వేది, మే 16(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ డెంగ్యూ దినోత్సవంలో భాగంగా శుక్రవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మూడు పద్ధతులు పాటించండి.. డెంగ్యూను దూరం చేయండి అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. జనావాసాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పీజే గాయత్రి, డాక్టర్ సీహెచ్ దుర్గాకావ్య తెలిపారు. పీఎల్ఎన్ స్వామి, ఎ.సరస్వతి, ఏఎన్ఎం, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్ విజయం భారత్‌కు గర్వకారణం

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ
- పి.గన్నవరం,యానాంలో ర్యాలీలు

పి.గన్నవరం, మే 16(ఆంధ్రజ్యోతి):ఆపరేషన్ సింధూర్ విజయం భారత్‌కు గర్వకారణమని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై పి.గన్నవరంలో నిర్వహించిన తిరంగా యాత్రలో ఆయన మాట్లాడారు. పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్ నుంచి 600అడుగుల జాతీయ జెండాతో స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకులతో పాటు మాజీ ఆర్మీ జవాన్లు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని సైన్యానికి, భారత్ మాతకు జేజేలు పలికారు. టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు, తహశీల్దార్ పి.శ్రీపల్లవి, ఎంపీడీవో కేవీ ప్రసాద్, టీడీపీ నియోజక వర్గ పరిశీలకులు షేక్ సుభాన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, మోకా ఆనంద సాగర్, శిరిగినీడి వెంకటేశ్వరరావు, చీకరమిల్లి వెంకటేశ్వరరావు, పాలూరి సత్యనందం, వాసంశెట్టి కుమార్, బొంతు పెదబాబు, సంసాని పెద్దిరాజు, మోల్లెటి శ్రీనివాసరావు,సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, జాలెం శ్రీనివాస రాజా, గణపతి వీరరాఘవులు, బొండాడ నాగమణి, అంబటి భూలక్ష్మి, తాటి కాయల శ్రీనివాసరావు, శేరు శ్రీనుబాబు, పాల్గొన్నారు.


పి.గన్నవరంలో జరిగిన తిరంగ ర్యాలీలో మాజీ ఆర్మీ ఉద్యోగులతో ఎమ్మెల్యే గిడ్డి

యానాంలో విజయోత్సవ ర్యాలీ
యానాం, మే 16(ఆంధ్రజ్యోతి): పహల్గాంలో భారతీయులపై జరిగిన దాడికి నిరసనగా భారత సైనికులు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీని యానాం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం యానాం బీజేపీ శాఖ అధ్యక్షుడు కనకాల రాజు ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సర్కిల్ నుంచి ఆర్ఏ కార్యాలయం వద్ద గల అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. నాయకులు కనకాల రామదాసు, మంచాల సత్యసాయికుమార్, కూనపరెడ్డి సూరిబాబు, కవల తిరుమల నాయుడు, బాబులు, సబ్బతి లోకేశ్వరరావు, డీవీవీ సత్యనారాయణ, తోట గంగభవాని, నల్లా జ్యోతి, విత్తనాల మహాలక్ష్మి, షేక్ ఆహ్మదునిస్సా పాల్గొన్నారు.

ఉపాధి లక్ష్యాల్లో స్కిల్ డెవలెప్‌మెంట్ భేష్


సిల్క్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీతో భేటీ అయిన ఎంపీ హరీష్‌మాధుర్

అమలాపురం, మే 16(ఆంధ్రజ్యోతి): యువతకు ఉద్యోగ భరోసా కల్పించే విధంగా ఏపీ స్కిల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ పనిచేస్తోందని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని సిల్క్ డెవలెప్‌మెంట్ కార్యాలయంలో ఎండీ జి.గణేష్ కుమార్‌తో ఎంపీ భేటీ అయ్యారు. దీనిలో భాగంగా స్కిల్ డెవలెప్‌మెంట్ మిషన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అప్ స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ కార్యకలాపాల పురోగతి, ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనపై చర్చించారు. ఈప్రాజెక్టులో ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్లను, వాటి పరిష్కార మార్గాలపై గణేష్‌కుమార్‌తో హరీష్ చర్చించారు. యువతను నైపుణ్యంతో తీర్చిదిద్ది, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈలక్ష్యాల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆత్మనిర్బర్ భారతదేశం దిశగా ముందుకు వెళ్లేందుకు దోహదపడుతుందని ఎంపీ పేర్కొన్నారు.

19న అంబాజీపేటలో నియోజకవర్గ మహానాడు

పి.గన్నవరం, మే16(ఆంధ్రజ్యోతి): అంబాజీపేట శ్రీవాసవి కన్యాకపరమేశ్వరి కల్యాణ మండపంలో ఈనెల19న నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు టీడీపీ నియోజకవర్గ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కుటుంబ సాధికార సమితి, బూత్ కన్వీనర్లు, గ్రామకమిటీలు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మండలస్థాయి పదవులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించాలని కోరారు. అలాగే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో జరిగే మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కాగా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లవల్సిన బాధ్యత నియోజకవర్గ నాయకులపై ఉందని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, బొంతు పెదబాబు, సంసాని పెద్దిరాజు, నేదునూరి వీర్రాజు, మద్దాల సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ కో-కన్వీనర్లు మోకా ఆనందసాగర్, దాసరి వీర వెంకటసత్యనారాయణ, చిట్టూరి శ్రీనివాస్, సత్తిబాబురాజు, మోల్లేటి శ్రీనివాస్, చొల్లంగి సత్యనారాయణమూర్తి, సూదా బాబ్జి, శేరు శ్రీనుబాబు, అరిగెల బాలరామ్మూర్తి, నాగాబత్తుల సుబ్బారావు, అంబటి భూలక్ష్మి, చెల్లిబోయిన గంగాదేవి, బొండాడ నాగమణి, కుంపట్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోఆర్డినేషన్‌కమిటీ కన్వీనర్ నామన రాంబాబు

పల్లె నిద్ర
మలికిపురం, మే 16(ఆంధ్రజ్యోతి): గూడపల్లి పల్లిపాలెంలో అంతర్వేది మెరైన్ సీఐ నవీన్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పల్లె నిద్ర చేశారు. మత్స్యకారులతో పలు అంశాలపై మాట్లాడారు. కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెచ్చెట్టి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి
ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి

యానాం, మే 16(ఆంధ్రజ్యోతి): యానాం డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో ఏడేళ్ల నుంచి 16ఏళ్ల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈసందర్భంగా మల్లాడి మాట్లాడారు. క్రీడాకారులకు అవసరమయ్యే సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానన్నారు. ఈక్యాంప్ మరో 23రోజులు కొనసాగనుంది. ఈసందర్భంగా మల్లాడి సమకూర్చిన బ్రేక్‌ఫాస్ట్‌ను క్రీడాకారులకు అందజేశారు.

రేపు తిరంగ యాత్ర ర్యాలీ
ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ముమ్మిడివరం, మే 16(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలో ఈనెల 18వ తేదీన అమరవీరులకు ఘన నివాళిఅర్పిస్తూ తిరంగ యాత్ర ర్యాలీని నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు శుక్రవారం తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పానికి, ఆపరేషన్ సిందూర్ అఖండ విజయానికి మనం సైతం అంటూ సాయుధ దళాలకు సమష్టిగా కృతజ్ఞతాభినందనలు తెలియజేసేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు, రైతులు, మహిళలు, నాయకులు, ఉద్యోగులు జాతీయ జెండాలతో తరలివచ్చి యాత్రలో పాల్గొని శాంతియుతంగా క్రమశిక్షణతో గౌరవ ప్రదంగా విజయవంతం చేయాలన్నారు.

రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
అంబాజీపేట, మే 16(ఆంధ్రజ్యోతి): కిశోర బాలికలు కౌమరదశలో రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.వెరన్నమ్మ సూచించారు. చిరతపూడి శ్రీనివాసనగర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

శివారు భూములకు ప్రతీ రబీలో నీటి ఎద్దడే!

ముమ్మిడివరం, మే 16(ఆంధ్రజ్యోతి): వరి పొలాలకు సేద్యపునీరు అందించే పంటకాల్వలను పూర్తిస్థాయిలో ఆధునికీకరణ చేపట్టకపోవడంతో రబీలో ప్రతీ ఏటా కాల్వ శివారు భూముల రైతులు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ముమ్మిడివరం మండల పరిధిలో ముఖ్యంగా మాగాం-అయినాపురం పంటకాల్వ, మాగాం-నక్కతిప్ప పంటకాల్వల శివారు భూముల రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. మాగాం-అయినాపురం పంటకాల్వ పరిధిలో క్రాపచింతలపూడి, ముమ్మిడివరం, సోమిదేవరపాలెం, అయినాపురం గ్రామాల పరిధిలో ప్రతీ సీజన్‌లో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈకాల్వపై ఆయా గ్రామాల పరిధిలో ఉపాధి పథకంలో గుర్రపుడెక్క, చెత్తా చెదారాన్ని తొలగించడానికి వీలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి ఎద్దడి సమయంలో ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జేసీబీతో చెత్తా చెదారాన్ని తొలగించినా, గుర్రపు డెక్క నివారణకు శాశ్వత చర్యలు చేపట్టకపోవడంతో సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. దీంతో రబీ పంటకు సాగునీరు అందక రైతులు ఎన్నో వ్యయప్రయాశలకు గుర వుతున్నారు. అలాగే మాగాం-నక్కతిప్ప చానల్ కూడా చెత్తాచెదారం పేరుకుపోయి సాగునీరు సక్రమంగా అందడంలేదు. ఈ పంటకాల్వపై కూడా రబీలో సాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈకాల్వ శివారు భూములు కూడా సాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. మండలంలో మిగిలిన గ్రామాల్లో ఉపాధిహామీ పథకం అమలులో ఉండడంతో ఎంతో కొంత చెత్తాచెదారం, పూడికత తొలగింపు వంటి పనులు జరుగుతున్నాయి. అయితే మాగాం-అయినాపురం, మాగాం-నక్కతిప్ప పంటకాల్వలకు మాత్రం నగర పంచాయతీ పరిధిలో పూడిక తొలగింపు చేపట్టకపోవడంతో సాగునీరు సక్రమంగా సరఫరా కాక కాల్వ శివారు భూములు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు.


ముమ్మిడివరం: మాగాం-అయినాపురం పంటకాల్వ సోమిదేవరపాలెం సమీపంలో చెత్తాచెదారం

రూ.2.30కోట్లు మంజూరు
డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్


రాజోలు డ్రైనేజీశాఖ కార్యాలయంలో మాట్లాడుతున్న గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్

రాజోలు, మే 16(ఆంధ్రజ్యోతి): రాజోలు నియోజకవర్గంలో డ్రెయిన్, ఇరిగేషన్ శాఖలకు మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ఈసందర్భంగా రాజోలులో డ్రైనేజీశాఖ కార్యాలయంలో డెల్టా ప్రాజెక్టు చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, డ్రైన్స్ శాఖల అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు, నీటి సంఘం అధ్యక్షులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. విలేకరులతో గుబ్బల మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో ఇరిగేషన్‌కు సంబంధించినటువంటి పంటకాల్వల్లో పూడిక తీతలకు కొన్ని కాల్వలకు మాత్రమే రూ.1.30కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. డ్రైనేజీ శాఖకు గుర్రపుడెక్క తొలగించుట, మట్టి తీయుటకు రూ.కోటి నిధులు మంజూరయ్యాయన్నారు. ఇరిగేషన్, డ్రైనేజీ శాఖలకు రూ.2.30కోట్లు నిధులకు సంబంధించిన పనులు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శనివారం ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ పినిశెట్టి బుజ్జి, రాజోలు వైస్‌డీసీ ఎ.బాబ్జినాయుడు, కడలి నీటిసంఘం అధ్యక్షుడు గాలిదేవర వెంకన్నబాబు, తాటిపాక నీటిసంఘం అధ్యక్షుడు కడలి కృష్ణమోహన్, మానేపల్లి నీటిసంఘం అధ్యక్షుడు మద్దాల తమ్మయ్య, లక్కవరం నీటిసంఘ అధ్యక్షుడు రాపాక మల్లికార్జున, మలికిపురం నీటిసంఘ అధ్యక్షుడు తిరుమల సుబ్బారావు, రామరాజులంక నీటిసంఘం అధ్యక్షుడు ఎం.సూర్యనారాయణరావు, డ్రైన్స్ డీఈ ఆర్.నాగార్జున, ఇరిగేషన్ డీఈఈ నాగేంద్రకుమార్, ఏఈ రమేష్, డ్రైన్స్ ఏఈఈ ఆనంద్, రేష్మ పాల్గొన్నారు.

తీర గ్రామాల అభివృద్ధికి సీఎస్సార్ నిధులు కేటాయించండి
ఎంపీ హరీష్ వినతి


రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ అసెట్ కార్యాలయంలో అసెట్ మేనేజర్‌తో మాట్లాడుతున్న ఎంపీ హరీష్‌మాధుర్

అమలాపురం, మే 16(ఆంధ్రజ్యోతి): అమలాపురం లోక్‌సభ నియోజవర్గంతో పాటు సముద్ర తీరప్రాంత గ్రామాల అభివృద్ధిపై చమురు సంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ గంటి హరీష్‌మాధుర్ అన్నారు. రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ కార్యాలయంలో అసెట్ మేనేజర్ శాంతన్‌దాస్‌తో పాటు పలువురు అధికారులతో శుక్రవారం భేటీ అయ్యారు. లోక్‌సభ అభివృద్ధికి చమురు సంస్థలు సహకరించాలని, ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా నిర్దిష్టమైన ప్రణాళికలతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సీఎస్సార్ నిధులు పూర్తిగా సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు కూడా ఓఎన్జీసీ సహకారం అందించాలని కోరారు.

సీపీఐ జిల్లా సమితి సమావేశం
అమలాపురం టౌన్, మే 16(ఆంధ్రజ్యోతి): సీపీఐ జిల్లా సమితి సమావేశం అమలాపురంలో పెద్దిరెడ్డి రాము అధ్యక్షతన శుక్రవారం జరిగింది. అతిథులుగా సీపీఐ జిల్లా ఇన్‌చార్జి డేగా ప్రభాకర్, సహాయకులు తాటిపాక మధులు హాజరయ్యారు. కోనసీమ జిల్లా ఆవిర్భావ సమయంలో ఏవిధంగా ఉందో ప్రస్తుతం కూడా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో నిర్లక్ష్యానికి గురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోనసీమ సమగ్ర అభివృద్ధికి సీపీఐ పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, చమురు సంస్థల నుంచి ఈప్రాంత అభివృద్ధికి న్యాయపరంగా రావాల్సిన అభివృద్ధి కోసం పోరాడాలని కోరారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల25న సీపీఐ జిల్లా సమితి సదస్సు అమలాపురంలో జరగనున్నందున అన్నివర్గాలవారు సహకరించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు దేవ రాజేంద్రప్రసాద్, కె.రామకృష్ణ, జి.రవికుమార్, చెల్లుబోయిన తాతారావు తదితరులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

బెల్టు షాపుపై దాడి.. వ్యక్తి అరెస్టు
ముమ్మిడివరం, మే 16(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన మండలం పెనుమెల్ల పంచాయతీ పరిధిలోని గొరగనమూడిలో బీర రామకృష్ణ బెల్టు షాపు నిర్వహిస్తుండగా ఆకస్మికంగా అతడ్ని అరెస్టుచేసి 18మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ఇన్‌చార్జి సీఐ రవితేజ శుక్రవారం తెలిపారు. అలాగే ఐ.పోలవరం మండలం ఎదుర్లంక చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో ఐ.పోలవరం మండలం తిల్లకుప్పకు చెందిన పళ్ల ధనబాబు 3ఎన్డీపీ మద్యం సీసాలు తరలిస్తుండగా అతడిని అదుపులోకి తీసుకుని, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.


రోడ్డు ఏర్పాటు చేయాలంటూ ధర్నా
మామిడికుదురు, మే 16(ఆంధ్రజ్యోతి): ఓఎన్జీసీ తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న పాశర్లపూడిలంక, పాశర్లపూడి గ్రామాల్లో రోడ్డు ఏర్పాటు చేయాలంటూ ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు శుక్రవారం ఓఎన్జీసీ పనులు నిర్వహిస్తున్న సైట్ వద్ద ధర్నా చేశారు. డ్రిల్లింగ్ జరుగుతున్న సైట్ వరకు రోడ్డు నిర్మించాలంటూ డిమాండ్ చేశారు. సంస్థ కార్యకలాపాల వల్ల రోడ్డు అధ్వానంగా తయారైందని, దీని వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. వెంటనే రోడ్డు ఏర్పాటుచేసి రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డ్రిల్లింగ్ సైట్ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌కు అందించారు. ధర్నాలో రైతులు పాల్గొన్నారు.

ఏపీ ఇసెట్‌లో విద్యార్థుల ప్రతిభ
మామిడికుదురు, మే 16(ఆంధ్రజ్యోతి): ఇటీవల వెలువడిన ఏపీ ఈసెట్‌లో మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఆదుర్రు గ్రామానికి చెందిన గుబ్బల సాయిమణిరత్నం అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో 9వ ర్యాంకు సాధించాడు. సామాన్య రైతు కుటుంబానికి చెందిన సాయి కష్టపడి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధిచడంపై అతని తల్లిదండ్రులు లక్ష్మణరావు, శ్యామలారావులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో తాను వ్యవసాయ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందుతానని, శాస్త్రవేత్తగా రైతులకు మేలైన యంత్ర పరికరాలు తయారుచేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నాడు. మొగలికుదురు గ్రామానికి చెందిన గోగి మోహినీస్పందన కోనసీమ జిల్లా స్థాయిలో 8వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచింది. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈమె గణిత విభాగంలో ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించినట్టు తండ్రి సత్యనారాయణ, తల్లి వెంటకలక్ష్మి తెలిపారు. ఇంజనీరింగ్ పూర్తిచేసి సివిల్స్ సాధించడమే తన ధ్యేయంగా మోహినీ తెలిపింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా గ్రామాల వాసులు అభినందించారు.


సాయిమణిరత్నం


మోహినీస్పందన

ఇసెట్‌లో యజ్ఞేశ్వరికి 28వ ర్యాంకు


యజ్ఞేశ్వరిని అభినందిస్తున్న పీఆర్‌ఈఈ రామకృష్ణారెడ్డి, డిప్యూటీ ఈఈ రాంబాబు

అమలాపురం టౌన్, మే 16(ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణానికి చెందిన పితాని యజ్ఞేశ్వరి ఇసెట్ సివిల్ ఇంజనీరింగ్‌లో రాష్ట్రస్థాయిలో 28వ ర్యాంకు సాధించారు. ఆరు నెలలుగా యజ్ఞేశ్వరి పీఆర్ ప్రాజెక్టుల విభాగంలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ తీసుకుంటూ డిప్యూటీ ఈఈ ప్రోత్సాహంతో ఆయన సమకూర్చిన ట్రైనింగ్ మెటీరియల్, జీపీటీ లెక్చరర్స్ సహకారంతో సివిల్ ఇంజనీరింగ్‌పై ఆమె పట్టు సాధించడం అభినందనీయమని పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ అన్యం రాంబాబు అభినందనలు తెలిపారు. చిన్న కార్పెంటర్ వృత్తి చేసుకునే పితాని వెంకటరమణ-అరుణ దంపతులు కష్టించి తనను చదివించారని, ఈ విజయాన్ని తన తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్టు ఆమె పేర్కొంది. ఈసందర్భంగా పీఆర్‌ఈ పులి రామకృష్ణారెడ్డి, డిప్యూటీ ఈఈ రాంబాబు, కాంట్రాక్టరు ఆంజనేయరెడ్డి, ఏఈలు సత్యనారాయణ, కొండలరావు తదితరులు యజ్ఞేశ్వరిని అభినందించారు.

తిరుచ్చిపల్లకీ సేవలో పులకించిన భక్త జనం



అమలాపురం రూరల్, మే 16(ఆంధ్రజ్యోతి): అమలాపురం మండలం బండారులంకలోని బీళ్లవారి వీధిలో ఉన్న శ్రీపద్మావతి అలివేలు మంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన తిరుచ్చిపల్లకీపై స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తుల గోవిందనామస్మరణతో మంగళవాయిద్యాల నడుమ పెద్ద సంఖ్యలో మహిళలు తిరుచ్చి పల్లకీలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. స్వామివార్లకు హారతులు పలికారు. అన్నదాన మహిళా సేవాసమితి సభ్యులు ఏకరూప చీరలు ధరించి పాల్గొనడంతో అందరినీ అలరించారు. భజన మండలితో కోలాటం నిర్వహించారు. అర్చకులు బీరక భీమేశ్వరరావు, అర్చకత్వంలో చింతపట్ల కృష్ణరామ్మోహనరావు-విజయలక్ష్మి దంపతులచే స్వామివార్లకు పూజాభిషేకాలు నిర్వహించారు. అంబేడ్కర్ యూత్, శ్రీనివాసా బాలమిత్ర సంఘం ప్రతినిధులు బళ్ల సత్తిరాజు, బూడిద సత్యనారాయణ, కారుపర్తి మహేష్, చింతా హేమ తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యకు ఊరట
ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కాట్రేనికోన, మే16(ఆంధ్రజ్యోతి): లోవోల్టేజీతో తీవ్ర ఇబ్బందులు శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తకు ట్రాన్స్‌కో అధికారులుస్పందించారు. చెయ్యేరు విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి చిర్రయానాం వెళ్లే విద్యుత్ లైన్‌ను కాట్రేనికోన సబ్ స్టేషన్ ఫీడర్‌పై వేసి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించారు. దీంతో ఉప్పూడి, వేట్లపాలెం, రాజానగరం, నాగపట్టణం, గచ్చకాయలపొర, చిర్రయానాం గ్రామాలప్రజల లోవోల్టేజీ సమస్యకు పరిష్కారంలభించింది.

మావుళ్లమ్మకు పూజలు
కాట్రేనికోన, మే16(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన మావుళ్లమ్మ ఆలయ సన్నిధిలోని సిద్ధివినాయకస్వామికి సంకష్టహరచతుర్థి సందర్భంగా శుక్రవారం పూజలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ ఫణికాంత్‌శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆణివిళ్ళ సాయిబాబా, రామకృష్ణపరమహంస, తాతపూడి గోపి, గ్రంధి రాంప్రసాద్, ఆణివిళ్ళ పవన్, చెరుకు కృష్ణ, సంసాని పాండురంగారావు, చెరుకు బాపిరాజు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్కును సందర్శించిన ఎమ్మెల్యే దేవ
రాజోలు, మే16(ఆంధ్రజ్యోతి): రాజోలులో పొన్నాడ సూర్యారావు పార్కును, అటల్‌బీహారీ వాజ్‌పేయి ఉద్యానవాలను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా పొన్నాడ సూర్యారావు పార్కు నిర్వాహకులు, ప్రముఖ న్యాయవాది వాడ్రేవు పాపయ్యపంతులు ఎమ్మెల్యే దేవతో కలిసి వెళ్లి పార్కును, ఉద్యానవనాన్ని, పిండ ప్రదానరేవును పరిశీలించి పుష్కర ఘాట్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే దేవకు సూచించారు. దాతల సహకారంతో పార్కును నిర్మించిన పాపయ్య పంతులును ఎమ్మెల్యే దేవ అభినందించారు. సర్పంచ్ రేవు జ్యోతి, వైఎస్ ఎంపీపీ పొలమూరి శ్యామ్‌బాబు, ఉపసర్పంచ్ పామర్తి రమణ, కాట్నరాజు, రావి మురళీ, కడలి వెంకటరమణారావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి
ఉప్పలగుప్తం, మే 16(ఆంధ్రజ్యోతి): శివారు గ్రామాల్లో తాగునీటి సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు డీబీ లోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ముఖ్య కార్యకర్తలతో కలిసి మండలంలోని శివారు గ్రామాల్లో పర్యటించి తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించారు. మహిళలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గొల్లవిల్లిలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నెల రోజులుగా చాలా గ్రామాలకు అరకొరగా తాగునీరు సరఫరా చేస్తున్నారని అన్నారు. చల్లపల్లి ప్రాజెక్టు పరిధిలో రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్న తాగునీరు కొంతకాలంగా వారానికి రెండు రోజులు మాత్రమే సరఫరా జరుగుతున్నట్టు వ్యాఖ్యానించారు. గొల్లవిల్లి ఎన్టీఆర్ కాలనీకి నెలల తరబడి తాగునీటి కొరత ఉన్నా పంచాయతీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రాజెక్టు వద్ద పంపింగ్ సక్రమంగా లేక పంచాయతీ ట్యాంకులు నిండటంలేదన్నారు. ఈఅంశంపై అధికారులను నిలదీయవలసిని పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని లోక్ ఆరోపించారు. తాగునీటి సరఫరాలో లోపాలను సవరించి అందరికీ నీరంచాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు
అంబాజీపేట, మే 16(ఆంధ్రజ్యోతి): ముక్కామల ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాలయ్యాయి. వక్కలంక గ్రామానికి చెందిన పిల్లి సతీష్ ఈనెల15న స్కూటీపై ముక్కామల నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో ఆర్టీసీ బస్సును తప్పించపోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టాడు. దీంతో సతీష్‌కు తీవ్రగాయాలు కాగా అమలాపురం ఆసుపత్రికి తరలించారు. సతీష్ బంధువు కొప్పిశెట్టి లక్ష్మిసాయిరామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.చిరంజీవి తెలిపారు.

సామాజిక, ఆర్థికాంశాలపై అవగాహన అవసరం
ముమ్మిడివరం, మే 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై యువత పూర్తి అవగాహన పెంపొందించుకుని, వాటిని వినియోగించుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చునని ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బెంగళూరుకు చెందిన ఇండియన్ సోషల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో కార్లెస్ సిస్టర్స్ ఆఫ్ థెరిసా, పీపుల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్, సత్యం చారిటబుల్ ట్రస్టు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ముమ్మిడివరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు మాట్లాడారు. ఇండియన్ సోషల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంధ్రా, తెలంగాణ జి.కరుణాకరావు మాట్లాడుతూ ఐఎస్ఐ తరపున ఇటువంటి కార్యక్రమాలు అమలు చేయడం, యువతకు ఆర్థిక నైపుణ్యాలు, అభివృద్ధికి ఎంతో దోహద పడతాయన్నారు. శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పుల్లెపు వెంకటేశ్వరరావు, జైభీమ్ చంద్ర, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు, సత్యం చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి ఎన్.సంజయ్, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం



వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా స్వామికి అష్టోత్తర పూజలు

● వాడపల్లి వెంకన్న ఒక్కరోజు ఆదాయం రూ.3.92లక్షలు

ఆత్రేయపురం, మే 16(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి భక్తులు దర్శించుకున్నారు. నోము ఆచరించి అష్టోత్తర పూజలు, నిత్యకల్యాణాలు నిర్వహించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,92,754 లభించినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



అన్నదాన భవన నిర్మాణానికి విరాళం అందిస్తున్న దృశ్యం

వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి అంబాజీపేటకు చెందిన నిచ్చెనకోళ్ళ మునేశ్వరరావు-వెంకటలక్ష్మి దంపతులు రూ.1,63,905లు విరాళం సమర్పించారు. దాతలకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

12 మందిపై బైండోవర్ కేసులు నమోదు



ఆత్రేయపురం తహశీల్దారు కార్యాలయంలో సారా కేసులో బైండోవర్ చేస్తున్న దృశ్యం

ఆత్రేయపురం, మే 16(ఆంధ్రజ్యోతి): కొత్తపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆత్రేయపురం మండలం పేరవరం, రాజవరం, వెలిచేరు గ్రామాలకు చెందిన సారా కేసులో పట్టుబడిన నిందితులు 12 మందిని శుక్రవారం తహశీల్దారు రాజేశ్వరరావు వద్ద ఎదుట హాజరుపరిచి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ కాత్యాయని తెలిపారు. దత్తత అధికారి ఎస్ఐ కె.అన్నవరం పాల్గొన్నారు.

ప్రజలలో అవగాహనతోనే
డెంగ్యూ నిర్మూలన

● అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో సుమలత



కపిలేశ్వరపురం: అంగరలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆలమూరు, మే 16(ఆంధ్రజ్యోతి): డెంగ్యూ వంటి వ్యాధులు దోమల కారణంగా వ్యాప్తిచెందుతుంటాయని వాటిని పూర్తిస్థాయిలో నివారణ జరగాలంటే ప్రజలలో పూర్తి అవగాహన ఉంటే డెంగ్యూ నిర్మూలన జరుగుతుందని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో ఎం.సుమలత సూచించారు. డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఆలమూరు మండలం పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్‌సీల పరిధిలో డెంగ్యూవ్యాధి అవగాహన ర్యాలీలు నిర్వహించారు. డెంగ్యూ అధికంగా దోమల వల్ల వస్తుందని దోమలను నివారణ చేసుకోవడం ద్వారా ఈవ్యాధిబారిన పడకుండా రక్షణ పొందవచ్చునన్నారు. ఇంటి పరిసరాలలో నీటి కుంటలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈవ్యాధి లక్షణాలు, నివారణకు చేపట్టాల్సిన చర్యలను సుమలత వివరించారు. ర్యాలీలో చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యులు ఎన్.లక్ష్మీస్నేహ, డి.సాయికిషోర్, బి.అనంతరామకృష్ణతో పాటు సిబ్బంది రెడ్డి, కె.జ్యోతికుమార్, ఏవీవీ.రాజా, బి.సూర్యనారాయణ, పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, వి.ఉమ, బాలామణి పాల్గొన్నారు.

డెంగ్యూ ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలి

కపిలేశ్వరపురం, మే 16 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో డెంగ్యూవ్యాధి ప్రభలకుండా ఉండేందుకు ప్రతీఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని అంగర పీహెచ్‌సీ వైద్యాధికారిణి రత్నకుమారి అన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని అంగర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ, సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. దోమల పెరుగుదల, వాటిని అరికట్టే విధానం, డ్రై డే ఫ్రై డే ప్రాముఖ్యత, వ్యాధి ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాంటీ లార్వా ఆపరేషన్స్, తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, డివిజనల్ ఎన్ఎల్ఈపీ నోడల్ అధికారి సీహెచ్ సూర్యారావు, ఎంపీహెచ్ఈవో జె.మల్లిఖార్జునుడు, హెచ్ఈ బి.రామారావు, హెచ్‌వీ మేరీమణి, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, స్టాఫ్ నర్సు బంగారు పాప, స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

ఆత్రేయపురం, మే 16(ఆంధ్రజ్యోతి): జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.. డెంగ్యూ ను ఓడించండి అనే నినాదాలతో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సౌమ్య, హేమశ్రీ, సీహెచ్‌వో అరుణకుమారి, సూపర్‌వైజర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

దోమల వ్యాప్తిని అరికట్టాలి

రాయవరం, మే 16(ఆంధ్రజ్యోతి): దోమల వ్యాప్తిని అరికడితేనే డెంగ్యూ నిర్మూలన సాధ్యమవుతుందని మాచవరం పీహెచ్‌సీ వైద్యుడు మణికంఠ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మాచవరం గ్రామంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మణికంఠ మాట్లాడుతూ ప్రజలంతా తమ పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, శరీరంపై ఎర్రటి దద్దుర్లు తదితర లక్షణా లు కనిపిస్తే వెంటనే పీహెచ్‌సీ వైద్యులను సంప్రదించాలన్నారు. తొలుతగా స్థానిక పీహెచ్‌సీ వద్ద నుంచి గ్రామంలో ప్రజలకు డెంగ్యూ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సీజనల్ వ్యాధులపైన అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ, ఎంపీహెచ్‌వో తులసీదాస్, సూపర్‌వైజర్ గోపాలకృష్ణ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మండపేట: డెంగ్యుపట్ల అప్రమత్తంగా ఉండాలని మండపేట మండలం కేశవరం, ద్వారపూడి ప్రభుత్వాసుపత్రి వైద్యులు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రమ్యశ్రీ, షిరాజాన్ వెస్లీలు ప్రజలకు పిలుపునిచ్చారు. దోమలుభారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమలు పెరగకుండా చూసుకోవాలని కోరారు. మండపేట మండలం ద్వారపూడి, కేశవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నేతృత్వంలో శుక్రవారం డెంగ్యూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండపేట మున్సిపల్ శానిటరీ సిబ్బంది, పంచాయతీల్లో డెంగ్యూ ర్యాలీలను నిర్వహించి ప్రజలకు ఆవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండపేట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆలమూరు: పెదపళ్ల పీహెచ్‌సీ వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది







ఆత్రేయపురం పీహెచ్‌సీ వద్ద, రాయవరం మండలం మాచవరం పీహెచ్‌సీ వద్ద, మండపేటలో మున్సిపల్ శానిటరీ సిబ్బంది డెంగ్యూపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రైతు బజార్ నిర్మాణం సత్వరం పూర్తి చేయండి

● మంత్రి వాసంశెట్టి సుభాష్



రైతు బజార్‌ను పరిశీలిస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం(ద్రాక్షారామ),మే16(ఆంధ్రజ్యోతి):రామచంద్రపురం పట్టణంలో రూ.80లక్షలతో నిర్మాణం చేపట్టిన రైతు బజార్ పనులు సత్వరం పూర్తిచేయాలని మంత్రి సుభాష్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక రైతుబజార్‌ను ఆయన పరిశీలించారు. రైతుబజార్‌ను ఆనుకుని ఉన్న స్థలంలో ఈట్ స్ట్రీట్ నిర్మాణం, సాంస్కృతి కార్యక్రమాల ప్రదర్శన వేదిక నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీకాంత్‌ను ఆదేశించారు. పట్టణంలో ప్రజలు సాయంత్రం వేళ ఆహ్లాదకర వాతావరణంలో గడిపేవిధంగా స్థలంలో నిర్మాణాలు జరగాలన్నారు. అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, టీపీవో వాసంశెట్టి శేషగిరి, మార్కెట్‌యార్డు కార్యదర్శి వాసుదేవరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కడియాల రాఘవన్, కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దంగేటి గౌరీశంకర్, టీడీపీ నాయకులు గుణ్ణం వినోద్‌కుమార్, టేకుమూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం



శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి సుభాష్

కె.గంగవరం, మే16(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం ఆయన కె.గంగవరం మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. గంగవరం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పెద్దింశెట్టి వారిపాలెం, కోటిపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు, కోట ఆర్‌అండ్‌బీ రోడ్డు, రాజవైరి, భట్లపాలిక, కావూరివారిపేట రోడ్డు, ఎర్రపోతవరం నుంచి రాళ్ళగుంట గ్రామం వరకూ సుమారు రూ.4.5కోట్లు ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడంతోపాటు, గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుప రచడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఏసురత్నం, కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, కె.గంగ వరం మేడిశెట్టి రవికుమార్, మల్లిపూడి బుజ్జి, రవ్వా భూషణం, గెడ్డం శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్ దేశ అత్యున్నత విజయం

● మంత్రి వాసంశెట్టి సుభాష్

కె.గంగవరం, మే16(ఆంధ్రజ్యోతి): ఉగ్రవాద నిర్మూలన లక్ష్యంగా భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం దేశ ఔన్నత్యానికి, సమగ్రతకు నిదర్శనమని కార్మికశాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ పేర్కొన్నారు. యర్రపోతవరం గ్రామంలో అమర జవాన్‌లకు ఆయన ఘన నివాళి అర్పిస్తూ తిరంగా యాత్ర చేపట్టారు. తిరంగ యాత్రలో భారత్ మాతాకీజై, వందే మాతరం అంటూ అమర జవాన్‌లకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా సంకటహర చతుర్థి

ఆలమూరు, మే 16(ఆంధ్రజ్యోతి): సంకటహర చతుర్థి సందర్భంగా శుక్రవారం గణపతి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలమూరు మండలంలోని ఆలమూరు, పెదపళ్ల, జొన్నాడ గ్రామాలలో సంకటహర చతుర్థి సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు గణపతి ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



పెదపళ్ల గణపతి ఆలయంలో పూజలతో స్వామివారు



కనువిందు చేస్తున్న రేలా పుష్పాలు

రావులపాలెం, మే 16(ఆంధ్రజ్యోతి): రహదారిలో ఎండ తీవ్రతతో ప్రయాణించే ప్రయాణికులకు నీడనివ్వడంతోపాటు ఆహ్లాదంగా రేలా పుష్పాలచెట్టు కనువిందు చేస్తోంది. ఈతకోట- పొడగట్లపల్లి రోడ్డులో కనువిందు చేస్తున్న ఈ రేలా పుష్పాల చెట్టు 'ఆంధ్రజ్యోతి' క్లిక్‌మనిపించింది.

'ఉపాధి లక్ష్యాల్లో స్కిల్ డవలప్‌మెంట్ భేష్'

అమలాపురం, మే 16(ఆంధ్రజ్యోతి): యువతకు ఉద్యోగ భరోసా కల్పించే విధంగా ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ పనిచేస్తోందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని సిల్క్ డవలప్‌మెంట్ కార్యాలయంలో ఎండీ జి.గణేష్‌కుమార్‌తో ఎంపీ భేటీ అయ్యారు. దీనిలో భాగంగా స్కిల్ డవలప్‌మెంట్ మిషన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ కార్యకలాపాల పురోగతి, ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనపై చర్చించారు. ఈప్రాజెక్టులో ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్లను, వాటి పరిష్కార మార్గాలపై గణేష్‌కుమార్‌తో హరీష్ చర్చించారు. యువతను నైపుణ్యంతో తీర్చిదిద్ది, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈలక్ష్యాల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆత్మనిర్భర్ భారతదేశం దిశగా ముందుకు వెళ్లేందుకు దోహదపడుతుందని ఎంపీ పేర్కొన్నారు.

రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అంబాజీపేట, మే 16(ఆంధ్రజ్యోతి): కిశోర బాలికలు కౌమరదశలో రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.వెరన్నమ్మ సూచించారు. చిరతపూడి శ్రీనివాసనగర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే
ప్రజావేదిక లక్ష్యం

● ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేట, మే 16(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజా పరిష్కారవేదికను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఆయన ఆదేశాల మేరకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కారవేదికలో నేరుగా ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి రావటం వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకో వటంవల్ల సత్వరం పరిష్కారం అవుతున్నాయని అయన అన్నారు. మండపేట పట్టణ టీడీపీ కార్యాలయంలో వేగుళ్ల శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించి నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారివద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. వాటిని పరిష్క రించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సంబందిత ప్రభుత్వఅధికారులను ఆదేశించారు. కూటమి నాయకులు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.



ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

ఉపాధి కూలీ కుటుంబానికి పరామర్శ



గుండెపోటుతో మృతిచెందిన ఉపాధి కూలీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీడీవో రామన్

ఆత్రేయపురం, మే 16(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు(58) ఉపాధి పనులు చేస్తు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు ఎంపీడీవో వెంకటరామన్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం పరంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఏపీవో విజయారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తీర గ్రామాల అభివృద్ధికి సీఎస్సార్ కేటాయించండి

● ఎంపీ హరీష్ వినతి

అమలాపురం, మే 16(ఆంధ్రజ్యోతి): అమలాపురం లోక్‌సభ నియోజవర్గంతో పాటు సముద్ర తీరప్రాంత గ్రామాల అభివృద్ధిపై చమురు సంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ గంటి హరీష్‌మాధుర్ అన్నారు. రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ కార్యాలయంలో అసెట్ మేనేజర్ శాంతన్‌దాస్‌తో పాటు పలువురు అధికారులతో శుక్రవారం భేటీ అయ్యారు. లోక్‌సభ అభివృద్ధికి చమురు సంస్థలు సహకరించాలని, ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా నిర్దిష్టమైన ప్రణాళికలతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సీఎస్సార్ నిధులు పూర్తిగా సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు కూడా ఓఎన్జీసీ సహకారం అందించాలని కోరారు.

'జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి'

అమలాపురం టౌన్, మే 16(ఆంధ్రజ్యోతి): సీపీఐ జిల్లా సమితి సమావేశం అమలాపురంలో పెద్దిరెడ్డి రాము అధ్యక్షతన శుక్రవారం జరిగింది. అతిథులుగా సీపీఐ జిల్లా ఇన్‌చార్జి డేగా ప్రభాకర్, సహాయకులు తాటిపాక మధులు హాజరయ్యారు. కోనసీమ జిల్లా ఆవిర్భావ సమయంలో ఏవిధంగా ఉందో ప్రస్తుతం కూడా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో నిర్లక్ష్యానికి గురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోనసీమ సమగ్ర అభివృద్ధికి సీపీఐ పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, చమురు సంస్థల నుంచి ఈప్రాంత అభివృద్ధికి న్యాయపరంగా రావాల్సిన అభివృద్ధి కోసం పోరాడాలని కోరారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల25న సీపీఐ జిల్లా సమితి సదస్సు అమలాపురంలో జరగనున్నందున అన్నివర్గాలవారు సహకరించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు దేవ రాజేంద్రప్రసాద్, కె.రామకృష్ణ పాల్గొని మాట్లాడారు.

నేడు పలుఅభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

రాయవరం, మే 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని లొల్ల గ్రామంలో శనివారం ప్రజా ప్రతినిధుల పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ చాట్రాతి జానకి రాంబా బు తెలిపారు. శుక్రవారం లొల్లలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డును, జలజీవన్‌మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి కార్యక్రమాన్ని, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంపీ గంటిహరీష్‌మాధుర్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని అభివృద్ధి పనులు ప్రారంభిస్తారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కపిలేశ్వరపురం, మే 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంగర 33బై11 కేవీ సబ్‌స్టేషన్‌లో రెండు కొత్త బ్రేకర్‌లను ఏర్పాటు చేయడం వల్ల శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కపిలేశ్వరపురం, అంగర, టేకి, మాచరమట్లు, శ్రీరామపురం, వెదురుమూడి, పడమరఖండ్రిక, నల్లూరు, కాలేరు, సుభద్రాపురం, వల్లూరు, నేలటూరు గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వాలీబాల్ శిక్షణ

మలికిపురం, మే16(ఆంధ్రజ్యోతి): తూర్పుపాలెంలో అడబాల స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు వాలీబాల్ ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారు. జూన్ వరకు శిక్షణ జరుగుతుంది. శిక్షణకు 80మంది వరకు పాల్గొన్నట్లు స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యదర్శి అడబాల వేణు తెలిపారు. ఉచితంగా భోజన, వసతి ఏర్పాటుచేశారు.